


# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక
21st ANNIVERSARY 2004-2025






శనివారం 14-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 272 రూ॥ 6.00








# పరువు నిలుపుకున్న కాంగ్రెస్..
# పదిలంగానే పట్టణాలలో బీఆర్ఎస్!







## ఏకపక్షంగా సాగని మున్సిపల్ ఎన్నికలు

- కాంగ్రెస్ కు కొంత మోదం.. కొంత ఖేదం.
- కాంగ్రెస్ మీద ఇంకా ఎంతో కొంత నమ్మకం చూపిన ప్రజలు.
- సంక్షేమ పథకాల అమలుపై కాంగ్రెస్ మీద ఆశలు.
- ఇంకా కాంగ్రెస్ మీద ప్రజలకు సన్నగిల్లని నమ్మకాలు.
- ప్రజా వ్యతిరేకత పెద్దగా కనిపించలేదు.
- ఆరు గ్యారంటీలు అమలు చేస్తే కాంగ్రెస్ కు తిరుగు లేదు.
- జనం మళ్ళీ పట్టం కట్టొచ్చు..కాంగ్రెస్ గెలవచ్చు.
- మున్సిపల్ ఎన్నికల గెలుపు గొప్పగా ఊహించుకోవద్దు.
- ప్రజలు మా వెనుకే వున్నరన్న భ్రమలు ఎక్కువగా వద్దు.
- సమిష్టి నాయకత్వం మాత్రమే విజయానికి దారి మర్చిపోవద్దు.

- బీఆర్ఎస్ బలంగా కాంగ్రెస్ ను ఢీకొట్టింది.
- బీఆర్ఎస్ నాయకులకు మనో ధైర్యం మిగిలింది.
- పార్టీ బలపడుతుందనే విశ్వాసం మరింత పెరిగింది.
- కష్టపడితే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల వరకు మరింత పుంజుకోవచ్చు.
- ప్రభుత్వం మీద పోరాటం చేయకపోతే ఇబ్బందులు రావొచ్చు.
- ప్రజా వ్యతిరేకతను పెంచకపోతే మరింత వెనుకబడి పోవొచ్చు.
- కేటీఆర్, హరీష్ ల నాయకత్వ పటిమ మరింత పెరగాలి.
- పూర్తిగా కేసీఆర్ చరిష్మా తగ్గలేదు.
- కేసీఆర్ పదేళ్ల పాలనా కాలం ప్రజలు మర్చిపోలేదు.
- ప్రజలు బీఆర్ఎస్ వెనుక బాగానే వున్నారు.

- బీజేపీ ని కూడా తక్కువగా అంచనా వేయొద్దు.
- బీజేపీ పెరుగుతోందని పాలక, ప్రతిపక్షాలు మర్చిపోవద్దు.

హైదరాబాద్, నేటిధాత్రి:

ఈసారి తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. బిఆర్ఎస్‌ను ఆదరించారు. బిజేపిని కూడా చూసుకున్నారు. గత రెండు సార్లు జరిగిన ఎన్నికల్లో ఇలాంటి తీర్పురాలేదు. ప్రభుత్వానికి అండగా నిలిచారు. ప్రశ్నించమని బిఆర్ఎస్‌కు కూడా బాగానే మద్దతిచ్చారు. ఇలాంటి విచిత్రమైన తీర్పు వస్తుందని ఎవరూ అనుకోలేదు. ప్రభుత్వానికి పూర్తి స్ధాయి మద్దతు లభిస్తుందని అధికార కాంగ్రెస్ పార్టీ అనుకున్నది. ప్రజా వ్యతిరేకతగా బాగా వుందని ప్రచారం చేసిను బిఆర్ఎస్ మెజార్టీ మున్సిపాలిటీలు గెలుస్తామని కలలుగన్నారు. అయినా అన్ని పార్టీల మాటలు విన్నారు. ఎవరిని గెలిపించాలో వారినే గెలిపించారు. అయితే ఇక్కడ స్ధానిక నాయకత్వాన్ని కూడా చూసినట్లు వున్నారు. తమ వార్డు ప్రజల పట్ల సన్నిహితంగా వున్న నాయకుల వైపు కూడా జనం నిలిచినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం పార్టీలను చూసి మాత్రమే జనం ఓట్లు వేయలేదని, పార్టీలకు పట్టం కట్టలేదని అర్దం చేసుకోవచ్చు. అదే జరిగితే ఏ రకంగా చూసినా వార్ వన్ సైడ్ కావాలి. కాని అలా జరగలేదు. ఆ తీర్పును ప్రజలు ఎక్కడా ఇవ్వలేదు. అయితే ఇక్కడ ఒక్క విషయం మాత్రం బలంగానే చెప్పుకోవచ్చు. ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత మాత్రం లేదని రుజువైంది. నిజంగా ప్రభుత్వం మీద వ్యతిరేకత వుంటే ఖమ్మం జిల్లాలో కూడా అది కనిపించాలి. అక్కడ ఎక్కడా వ్యతిరేకత కనిపించిన దాఖలాలు లేవు. అలాగే నల్లగొండ జిల్లా, మహాబూబ్ నగర్ జిల్లాలోనూ ప్రభుత్వానికి ప్రజల మద్దతు స్పష్టంగా కనిపించింది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఒక రకంగా కాంగ్రెస్ స్వీప్ చేసినట్టే అని చెప్పుకోవాలి. ఇలా మూడు ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ ప్రభంజనం కనిపించింది. ఈ మూడు జిల్లాల్లో జనం ఎందుకు ఎక్కువగా కాంగ్రెస్ పార్టీ వైపు నిలిచారన్నదానిపై కూడా అధ్యయనం చేయాల్సి వుంటుంది. మిగతా జిల్లాల కన్నా, ఈ మూడు జిల్లాలకు ప్రభుత్వ నిదుల వరద పారిస్తోందా? అభివృద్ధి మీద ఎక్కువ దృష్టిపెడుతుందా? అనేది కూడా తెలియాలి. ఎందుకంటే గతంలో సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాలకేనా నిదులు అంటూ కాంగ్రెస్ పదే పదే ఆరోపణలు చేస్తూ వచ్చేది. అలాగే ఇక్కడ కూడా బలమైన మంత్రులున్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నారు. అందులో ఒకరు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వున్నారు. తెలంగాణలో పవర్ ఫుల్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వున్నారు. రాజకీయంగా, పాలనా పరంగా అనుభవం వున్న మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వున్నారు. ఈ ముగ్గురి రాజకీయం ముందు బిఆర్ఎస్ మరోసారి చతికిలపడింది. కోలుకోలేని దెబ్బ తిన్నది. ఇక నల్లగొండ విషయానికి వస్తే ఇక్కడ బలమైన నాయకత్వం పనిచేసిందనే చెప్పాలి. రాజకీయంగా, పాలనాపరంగా అపరామైన అనుభవం వున్న సీనియర్ నాయకుడు జానారెడ్డితోపాటు, ఆయన వారసులు, ఇద్దరూ ప్రజా ప్రతినిదులుగా వున్నారు. వారికి తోడు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వున్నారు. సీనియర్ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి వున్నారు. ఆయన సోదరుడు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి వున్నారు. గత ఎన్నికల్లో ఒక్క సీటు అన్ని నియోజకవర్గాలలోనూ కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగిరింది. సర్పంచ్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఎక్కువ సర్పంచ్‌లు గెలిచింది. ఆ పరంపర మున్సిపల్ ఎన్నికల్లోనూ కనిపించింది. ఇక్కడ వార్ వన్ సైడ్ జరిగింది. ఇక సిఎం. రేవంత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి పాలమూరు మరో సారి కాంగ్రెస్ జయకేతనం ఎగురువేసింది. పాలమూరు గడ్డ కాంగ్రెస్ అడ్డా అని నిరూపించినట్లైంది. సిఎం. రేవంత్‌రెడ్డి సొంత ఇలాఖా కొడంగల్‌లో బిఆర్ఎస్‌కు చోటు లేకుండాపోయింది. మొత్తం సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకున్నది. పాలమూరు ఉమ్మడి జిల్లా నుంచి సిఎం.తో పాటు మరో ఇద్దరు మంత్రులున్నారు. వారు కూడా తమ సత్తాను చాటుకున్నారు. సీనియర్ మంత్రి జూపల్లి కృష్ణారావు, మరో మంత్రి వాకిటి శ్రీహరిలు కూడా బాగా కష్టపడ్డారనేది విషయం తేట తెల్లమైంది. మహాబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. అయితే ఈ విజయాన్ని సిఎం. రేవంత్‌రెడ్డి పాలనకు అంకితమివ్వొచ్చని చెప్పొచ్చు. ఆయన అన్ని ఎన్నికలను ప్రతిష్టాత్మకంగానే తీసుకుంటున్నారు. సర్పంచ్ ఎన్నికలే కదా? అని ఊరుకోలేదు. ఏది ఏమైనా గెలుపు ముఖ్యం. గెలిచి తీరుడు చాలా ముఖ్యం. అందుకే మున్సిపల్ ఎన్నికల్లోనూ సిఎం. రేవంత్ రెడ్డి సభలు నిర్వహించారు. ప్రజలను ఒప్పించారు. తనపై నమ్మకం వుంచాలని కోరారు. ప్రజలు కూడా అలాగే తీర్పునిచ్చారు. ప్రభుత్వం మీద ప్రజలకు నమ్మకం సన్నగిల్లలేదని కాంగ్రెస్‌ను గెలిపించారు.

ఈ గెలుపు కాంగ్రెస్‌కు మరింత ఊపునిచ్చిందని చెప్పడంలో సందేహం లేదు. తెలంగాణలో కాంగ్రెస్‌పై వ్యతిరేకత లేదని చెప్పడానికి ఈ మున్సిపల్ ఎన్నికలే నిదర్శనం. అదే సమయంలో కాంగ్రెస్‌ను బిఆర్ఎస్ కూడా బలంగానే ఢీ కొట్టిందనే చెప్పాలి. బిఆర్ఎస్‌కు ఊహించని సీట్లే వచ్చాయి. నిజానికి ఓ ఐదారు మున్సిపల్ చైర్మన్లు వస్తాయని మాత్రమే అనుకున్నారు. కాంగ్రెస్‌కు 80శాతానికి పైగా కౌన్సిలర్లు , కార్పోరేటర్లు గెలుస్తారని అంచానా వేశారు. కాని బిఆర్ఎస్ బలంగానే కాంగ్రెస్‌తో కొట్లాడిందనే చెప్పాలి. అయినా ఇంకా ఎక్కడో బిఆర్ఎస్ వెనుకబడింది. ముఖ్యంగా నల్లగొండ, ఖమ్మం, ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెద్దగా ప్రచారం కూడా సాగించినట్లు లేదు. ఎంత సేపు హరీష్‌రావు సిద్దిపేట, మెదక్ జిల్లాల మీదనే దృష్టిపెట్టారు. మిగతా జిల్లాల్లో ఇంత విరివిగా ప్రచారం సాగించలేదు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటు కూడా అన్ని జిల్లాలను చుట్టి వచ్చినా, ఆయన ప్రభావం పూర్తిగా కనిపించలేదు. బిఆర్ఎస్ బలంగా వుండే ఉత్తర తెలంగాణలో బిఆర్ఎస్‌కు కొంత ఎదురుదెబ్బ తగిలింది. కరీంనగర్ జిల్లాలో బిఆర్ఎస్‌కు మంచి పట్టు వుంది. కరీంనగర్ కార్పోరేషన్‌ను నిలబెట్టుకోవాల్సిన చోట చతికిలపడింది. గతంలో వార్ వన్ సైడ్ అనేలా విజయాలు అందుకున్న బిఆర్ఎస్‌కు వరస ఓటములు వెంటాడుతున్నా, పార్లమెంటు ఎన్నికల తర్వాత కొంత కోలుకున్నట్లే కనిపిస్తోంది. పార్లమెంటు ఎన్నికల్లో మూడో స్ధానానికి పడిపోయిన, బిఆర్ఎస్ గత సర్పంచ్ ఎన్నికలు, ఈ మున్సిపల్ ఎన్నికల్లో రెండో స్ధానానికి చేరుకోవడం ఒక రకంగా ఊరటనిచ్చే అంశమే. అయినా ఈ బలం చాలదు. వచ్చే ఎన్నికలకు ఈ మాత్రం బలం అసలే సరిపోదు. కాకపోతే బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు మున్సిపల్ ఎన్నికలు కొంత మనో ధైర్యాన్నే కల్పించాయని చెప్పాలి. పార్లమెంటు ఎన్నికల తర్వాత చతికిలపడిపోయిన బిఆర్ఎస్‌కు సర్పంచ్ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు ఆక్సీజన్‌ను అందించాయి. పార్టీ నాయకుల్లో వచ్చే ఎన్నికల వరకు మరింత బలపడుతుందనే విశ్వాసం పెరిగిందని అనుకోవచ్చు. అయితే బిఆర్ఎస్ ఎవరిని నిలబెడితే వారిని గెలిపించాలన్న ప్రకటనలు మాత్రం తప్పు. పార్టీకోసం పనిచేసిన వారికి పార్టీలో ప్రాధాన్యత కల్పించాలి. ప్రజల్లో ఆదరణ వున్న నాయకులను ప్రజాక్షేత్రంలోకి దింపాలి. ఎన్నికల బరిలో నిలపాలి. పార్టీ పేరు చెప్పుకొని అరాచకాలు గతంలో చేసిన వారు చాలా మంది వున్నారు. వారికి ప్రజల్లో బలం లేదు. సానుభూతి లేదు. వారికి గౌరవం అసలే లేదు. అలాంటి వారికి టిక్కెట్లు ఇచ్చి గెలిపించాలంటే ప్రజలు ఒప్పుకోరు. జనం మెచ్చిన నేతలకు టిక్కెట్లు ఇ స్తేనే గెలిపిస్తారు. మున్సిపల్ పరిధిలో స్ధానికంగా బిఆర్ఎస్‌లో బలమైన నాయకుడు, ప్రజలకు చేరువలో వుండే నాయకుడికి కాకుండా పార్టీ పేరు చెప్పుకునే నాయకులకు టిక్కెట్లు ఇవ్వడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయి. సీనియర్ నాయకులకు ఎక్కడో అక్కడ టికెట్లు ఇవ్వాలనే ఉద్దేశం మంచిదే. కాని ఆ వార్డలకు సంబంధం లేని నాయకులకు టిక్కెట్లు ఇవ్వడం అనేది కూడా సరైంది కాదు. గెలుస్తామన్న ధీమాలో కూడా నిజాలు వెతుక్కోవాలి. స్ధానిక నాయకులకు టిక్కెట్లు ఇవ్వాలి. అంతే కాని ఎక్కడో నివాసం వుండే నాయకుడిని, సంబంధం లేని వార్డులలో టిక్కెట్లు ఇవ్వడం వల్ల ఆ నాయకుడు అందుబాటులో వుండలేరు. ప్రజలకు ఆ నాయకుడి దగ్గరకు వెళ్లలేరు. ప్రజలకు నిత్యం స్ధానికంగా అందుబాటులో వుండే నాయకులను కాదని, బిఆర్ఎస్ నేల విడిచి సాము చేసింది ఓటమిని కొని తెచ్చుకున్నది. అతి విశ్వాసం మరోసారి బిఆర్ఎస్ కొంప ముంచింది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక
శనివారం 14-02-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 272 రూ॥ 6.00

# 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది “అక్షరం”

“నేటిధాత్రి” అక్షర ప్రయాణంలో “20 మైలు రాళ్ళు ” దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ “21 వ వసంతం” లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## “నేటిధాత్రి” అక్షర ప్రయాణంలో

మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444




వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034




నిష్పక్షపాత వార్తల నిలయం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



## న్యాయవాదులకు ఆహ్వానం

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో 21 సంవత్సరాల అనుభవం కలిగిన "నేటిధాత్రి" పత్రికలో "లీగల్ టీం" లో చేరడానికి జిల్లాల వారీగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ఆశావాహులైన న్యాయవాదులకు ఆహ్వానం.

ఆసక్తి కలిగిన న్యాయవాదులు బయోడేటాను కింది నెంబర్లకు వాట్సప్ ద్వారా పంపించగలరు.

"నేటిధాత్రి" కార్యాలయము. రోడ్ నెం. 3, బంజరహిల్స్,హైదరాబాద్
9908658888, 9989138678, 6281849354



శనివారం 14-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 272 రూ॥ 6.00


# ప్రజాపాలన ఫలితమే ఈ విజయం



హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని.. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద- మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు రేవంత్. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితం అవుతామన్నారు. భవిష్యత్?లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌ను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పుకొచ్చారు.



## ముఖ్యమంత్రిని అభినందించిన ప్రియాంక

ఢిల్లీ, నేటిధాత్రి:

దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటిస్తున్నారు. హస్తినలో సీఎం పర్యటన షెడ్యూల్ బిజీ బిజీగా సాగుతోంది. రెండు రోజుల పర్యటనలో భాగంగా పలువురు నేతలతో రేవంత్ సమావేశమవుతున్నారు. ఇవాళ(శుక్రవారం) ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

07 లో

## మున్సిపల్ ఎన్నికలు.. సత్తా చాటిన హస్తం పార్టీ

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,347 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 64 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ 717 వార్డుల్లో గెలుపొందింది. దాంతో 13 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. బీజేపీ 261 వార్డుల్లో గెలుపొందారు. స్వాతంత్ర అభ్యర్థులు.. 256 వార్డుల్లో విజయం సాధించారు. 38 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకుంది.



అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం.

## ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ



- బకాయిలపై అధికార, విపక్షాల పరస్పర విమర్శలు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ విపక్ష నేత బొత్స
- బొత్స తీరును తప్పు పట్టిన మంత్రి లోకేశ్
- నిరసనగా వైసిపి సభ్యుల వాకౌట్

అమరావతి, నేటిధాత్రి:

ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ సాగింది. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. బకాయిలు చెల్లిచడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ విపక్ష వైసిపి సభ నుంచి వాకౌట్ చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అసత్యాలు మాట్లాడుతుందంటూ శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైర్అయ్యారు. తమకు వాకౌట్ చేయటం

04 లో

## కల్తీ మద్యంపై అసెంబ్లీ వాడీవేడీ చర్చ

- సంపూర్ణ మద్యనిషేధం పేరుతో ఏరులా పారించిన వైసిపి
- అసెంబ్లీలో మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం

అమరావతి, నేటిధాత్రి:

ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు ప్రారంభమయ్యాయి. శుక్రవారం సభలో ప్రశ్నోత్తరాల్లో కల్తీ

04 లో

## మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం



- వడ్డేపల్లి మున్సిపాలిటీ జాగృతి కైవసం
- ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కింద పోటీచేసి విజయం

గద్వాల, నేటిధాత్రి:

తెలంగాణలోని మున్సిపాలిటీ ఫలితాల్లో సంచలనం నమోదయ్యింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

04 లో

## అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం



- భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం
- బీఆర్ఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లు మూయించాం
- డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్
- సింగరేణిలో అక్రమాలను బయటపెట్టగలిగాం
- 750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, నేటిధాత్రి:


మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడాడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ

## కొత్తగూడెంలో హంగ్ పరిస్థితి

### సిపిఐకి ఓపెన్‌గా మద్దతు తెలిపిన కేటీఆర్

హైదరాబాద్, నేటిధాత్రి:

కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో హంగ్ ఏర్పడిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అసక్తికర కామెంట్స్ చేశారు. కొత్తగూడెంలో మాతో కలిసొస్తే సీపీఐకి అన్ కండిషనల్ సపోర్ట్ చేస్తామని కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 60 స్థానాలకు గానూ సీపీఐకి 22, కాంగ్రెస్‌కు 22, బీఆర్ఎస్‌కు 8, బీజేపీ, సీపీఎం పార్టీలకు చెరో స్థానం దక్కింది. మిగతా ఆరు చోట్ల ఇండిపెండెంట్లు విజయం సాధించారు. దీంతో అక్కడ హంగ్ ఏర్పడింది. ఇప్పుడు మేయర్ పదవి దక్కాలంటే సీపీఐకి ఇంకా 9 స్థానాలు అవసరం. ఎమ్మెల్యే కూనమనేని ఎక్స్ ఆఫీసియో ఓటుతో పాటు బీఆర్ఎస్ 8 ఓట్లు కలిస్తే కొత్తగూడెం మేయర్ పీఠం సీపీఐకి దక్కే అవకాశముంది. ఇవాళ సింగరేణిని కాంగ్రెస్, బీజేపీలు కలిసి దోచుకుంటున్నాయి. సింగరేణిలో దోపిడిని అడ్డుకోవడంలో మాతో కలిసొస్తే సీపీఐకి మద్దతిస్తామని కేటీఆర్ అన్నారు. ఇవాళ సింగరేణిలో దోపిడీ జరుగుతుంటే కేంద్రంలో ఉన్న బీజేపీ పట్టించుకోవట్లేదు. అంటే ఈ రెండు పార్టీలు కలిసే సింగరేణిని దోచుకుంటున్నాయి. సింగరేణిలో జరుగుతున్న స్కాంలు, దుర్మార్గాలకు అడ్డు కట్ట వేయాలంటే మేం సీపీఐతో కలిసొస్తామని కూనమనేనికి ఓపెన్ ఆఫర్ ఇచ్చామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.



## చిట్యాలలో ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ విజయం

నల్లగొండ, నేటిధాత్రి:

రాష్ట్రంలో రెండు కార్పోరేషన్‌లు, 116 మున్సిపాలిటీలకు ఇటీవల

12 లో

## హంగ్ మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్

### అప్పుడే బేరసారాలు మొదలు



హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ వ్యాప్తంగా 7 మున్సిపల్ కార్పొరేషన్‌లు,116

12 లో

## జనగామలోనూ తప్పని హంగ్

జనగామ, నేటిధాత్రి:

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో 11

12 లో

## ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటై కొట్లాడినా బీఆర్ఎస్ గెలుపును అడ్డుకోలేకపోయారు

- 700కు పైగా స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు - కాంగ్రెస్ ప్రజావ్యతిరేక పాలనకు నిలువుటద్దం
- రేవంత్ ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకతకు మున్సిపల్ ఫలితాలే నిదర్శనం: మాజీ హరీశ్ రావు

హైదరాబాద్, నేటిధాత్రి:

ముఖ్యమంత్రి, మంత్రులు సహా యావత్ ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటై కొట్లాడినా మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును అడ్డుకోలేకపోయారు. అధికార దుర్వినియోగం, డబ్బు రాజకీయాలు, బెదిరింపులు అన్నింటినీ తట్టుకుని గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలనకు చెంపపెట్టు అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దాదాపు 700 పైగా వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపు సాధించడం యాదృచ్ఛికం కాదన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వంపై రోజురోజుకూ పెరుగుతున్న ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శనం అని పేర్కొన్నారు.

పల్లె, పట్టణం తేడా లేకుండా రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి మందగించింది. ఎన్నికల హామీలు గాలిలో కలిసిపోయాయి. సంక్షేమ పథకాలు అటకెక్కాయి. అందువల్లనే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటు అనే



కొరడాతో ప్రజలు బుద్ధి చెప్పారు. కాంగ్రెస్‌ను గద్దె దించే శక్తి ఒక్క బీఆర్ఎస్ కు మాత్రమే ఉందని, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని మొన్న పంచాయితీ ఫలితాలు, నేడు మున్సిపల్ ఫలితాలు కుండబద్దలు కొట్టి చెప్పాయన్నారు. అధికార పక్షం దౌర్జన్యాలను ఎదుర్కొని, ప్రతిపక్షంలో ఉంటూ సాధించిన ఈ ఫలితాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయి. పాలన గాలికి వదిలి.. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయకుండా కాలం గడుపుతున్న రేవంత్ సర్కారు భరతం పడుతూనే ఉంటం. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ఫైఫల్యాలను ఎండగడుతూనే ఉంటం. ప్రజల ఆశీస్సులతో తెలంగాణలో గులాబీ జెండా ఎగురేసేందుకు నిర్విరామ పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలు, దౌర్జన్యాలకు ఎదురొడ్డి కార్పొరేటర్లు, కౌన్సిలర్లుగా గెలిచి సత్తా చాటిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సైనికులందరికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.



## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ బలపడింది

- ఎక్కువ ఓట్లు..సీట్లు సాధించుకోగలిగాం
- కరీంనగర్, నిజామాబాద్ కైవసం చేసుకుంటున్నాం
- ఫలితాలపై మీడియాతో రామచంద్రరావు

హైదరాబాద్, నేటిధాత్రి:

మున్సిపల్ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. గణనీయంగా ఓట్లు సాధించామని, పలుచోట్ల సీట్లు గెలిచామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు

04 లో

## మున్సిపల్ ఎన్నికల్లో కారు దూకుడు.. బలమైన ప్రతిపక్షంగా బీఆర్ఎస్..!

హైదరాబాద్, నేటిధాత్రి:

మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ దూకుడు కనబరిచింది. అధికార కాంగ్రెస్ పార్టీని సగం మున్సిపల్ స్థానాల కే పరిమితం చేస్తూ.. తెలంగాణలో తామే బలమైన ప్రతిపక్షమని చాటుకుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనే రేవంత్ సర్కార్‌కు షాకిస్తూ.. విజయదుందుభి మోగించిన గులాబీ పార్టీ.. పుర పోరులోనూ గట్టి పోటీనిచ్చింది. ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న బీఆర్ఎస్ 'అధికారం



కోల్పోయింది. లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవలేదు. ఇక పార్టీ పని అయిపోయింది. మున్సిపల్ ఎన్నికల్లో కష్టమే" అని కొన్ని మీడియాలు కోడై కూస్తూ.. ప్రచురించిన కథనాలను తిప్పికొట్టింది బీఆర్ఎస్ క్యాడర్. మున్సిపల్ ఎన్నికలకు పక్కాగా సిద్ధమైన బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో విజయవంతమైంది. ఓవైపు సోషల్ మీడియాలోరు గ్యారంటీల అమలును, ప్రభుత్వ తీరును ప్రశ్నించి కాంగ్రెస్ పార్టీని ఉక్కిరి బిక్కిరి చేసింది. మరోవైపు ప్రజా క్షేత్రంలో సమస్యలను ఎత్తి చూపుతూ ప్రతిపక్ష బాధ్యతను సమర్థంగా నిర్వహించింది. ఫలితంగా మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ పార్టీని దెబ్బతీసి.. బీ టీమ్ అన్న ముద్ర వెయ్యాలని చూసిన రెండు జాతీయ పార్టీలకు దిమ్మతిరిగే షాకిచ్చింది కారు పార్టీ.

# ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ



అమరావతి, నేటిధాత్రి:
ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ సాగింది. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరగింది. బకాయిలు చెల్లిచడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ విపక్ష వైసిపి సభ నుంచి వాకౌట్ చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అసత్యాలు మాట్లాడుతుందంటూ శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైర్అయ్యారు. తమకు వాకౌట్ చేయటం ఫ్యాషన్ అని కొందరు మాట్లాడుతు న్నారని.. అది ఫ్యాషన్ కాదని, అలా చేస్తే అయినా కూటమి ప్రభుత్వంలో మార్పు వస్తుందని భావిస్తున్నామని తెలిపారు. తాము సమాధానాలు చెప్తే వినాలని.. అవాస్తవాలు మాట్లాడటం సరికాదన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రశ్నకి ప్రభుత్వం నుంచి సరైన సమాధ్రానం రాకాపోవడంతో సభ నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ అయ్యారు. మండలిలో వైసీపీ ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ 'రూ.8500 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు న్నాయి. ఇప్పటికి కేవలం రూ.700 కోట్లు మాత్రమే కూటమి ప్రభుత్వం చెల్లించింది. ఇంకా రూ.7800 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. వైఎస్ జగన్ హయాంలో ఎప్పటి బకాయిలు అప్పుడే చెల్లించారు. కూటమి ప్రభుత్వం 8 విడతల బకాయి పెట్టింది' అని అన్నారు. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ?'అసలు మేం బకాయిలు పెట్టలేదని వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెప్తున్నారు. ఏ క్వార్టర్ కు ఆ క్వార్టర్ చెల్లింపులు చేశామనడం అవాస్తవం. ఇప్పటి వరకు రూ.1859 కోట్లు చెల్లించాం. ఈ విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల బకాయిలు పూర్తిగా చెల్లించాం. కాలేజీలకు ఇప్పటికే చెల్లింపులు చేసిన విద్యార్థులకు వారి ఖాతాల్లోకి నగదు వేస్తాం. గతంలో కొన్ని తప్పుడు విధానాల్లో అప్పటి ప్రభుత్వం చెల్లింపులు చేసింది. అన్నింటినీ అధిగమించి ముందుకు వెళు తున్నాం' అని చెప్పారు. విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ 'గత ప్రభుత్వ హయాంలో నాలుగు వేల కోట్లు బకాయి ఉందని చెప్పటం అవాస్తవం. ఎన్నికల కోడ్ రావటంతో ఒక్క క్వార్టర్ మాత్రమే బాకాయి పెట్టాం. అది కూడా అప్పటి ప్రతిపక్షం ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయటం వల్ల మాత్రమే పెండింగ్ పెట్టాల్సి వచ్చింది. అసలు ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు ఎప్పటిలోపు చెల్లిస్తారో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'విపక్షనేత బొత్స గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెప్పిన దానిలో నిజం లేదు. మేము అన్నీ రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నాం. విద్యాశాఖ మంత్రిగా వాస్తవాలు చెప్పే హక్కు మాకుంది. గత ప్రభుత్వం 4064.59 కోట్లు బకాయలు పెట్టి వెళ్ళింది. నేను మాట్లాడిన దానికి అన్నీ ఆధారాలు సభ ముందు ఉంచుతాం అని అన్నారు.

# శివరాత్రి 15 ఆదివారమే

## తేల్చి చెప్పిన పండితులు



శ్రీశైలం, నేటిధాత్రి:
పరమ శివుడి పవిత్రమైన పర్వదినం మహా శివరాత్రి. మహా శివరాత్రి రోజు ఉపవాసంతో జాగారం చేస్తే ఎంతో పుణ్యంగా భావిస్తారు హిందూవులు. ఈ ఏడాది పండుగ ఏ రోజు వచ్చింది.. 15వ తేదీనా.. 16వ తేదీనా.. ఆదివారమా.. సోమవారమా అనే సందేహం చాలా మందిలో వ్యక్తం అవుతుంది. అందరూ 15వ తేదీనే మహారాత్రి అంటున్నా.. కొందరు మాత్రం 16వ తేదీ కదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. హిందూ మతంలో అత్యంత పవిత్ర పండుగల్లో ఒకటి అయిన మహాశివరాత్రి ఫిబ్రవరి 15వ తేదీ నాడు జరుపుకోవాలని పండితులు నిర్ణయించారు. చతుర్దశి తిథి ప్రారంభం: ఫిబ్రవరి 15 సాయంత్రం 5:04 గంటలకు ప్రారంభమై, తిథి ముగింపు: ఫిబ్రవరి 16 సాయంత్రం 5:34 గంటల వరకు ఉంటుంది. నిషిత కాల ముహూర్తం : ఫిబ్రవరి 15 12:09 నుండి 1:01 ఉంటుంది. హిందూ పండుగలను సాధారణంగా ఉదయ తిథి ..సూర్యోదయం.. ఆధారంగా జరుపుకున్నప్పటికీ, నిషిత కాలంలో చతుర్దశి వచ్చే రోజున మహాశివరాత్రిని జరుపుకుంటారు. ఈ నియమం ఆధారంగా, మహాశివరాత్రిని ఫిబ్రవరి 15న జరుపుకుంటారు. మహాశివరాత్రి రోజు అభిషేకం చేసేందుకు శుభ ముహూర్త సమయాలు మహాశివరాత్రి రోజు రాత్రి శివుని పూజకు అత్యంత పవిత్రమైన సమయం నిషిత కాలం అని పండితులు సూచిస్తున్నారు.


# కల్తీ మద్యంపై అసెంబ్లీ వాడీవేడీ చర్చ

- సంపూర్ణ మద్యనిషేధం పేరుతో ఏరులా పారించిన వైసిపి
- అసెంబ్లీలో మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం



అమరావతి, నేటిధాత్రి:
ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు ప్రారంభమయ్యాయి. శుక్రవారం సభలో ప్రశ్నోత్తరాల్లో కల్తీ మద్యంపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం ఇచ్చారు. కల్తీ మద్యంపై ఏపీ అసెంబ్లీలో వాడీవేడిగా చర్చలు జరుగుతున్నాయి. కల్తీ మద్యానికి సంబంధించి 29 కేసులు నమోదు చేశామని తెలిపారు. కల్తీ మద్యం తరలింపునకు ఉపయోగించిన 34 వాహనాలను సీజ్ చేశామని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో ఇతర రాష్ట్రాల నుంచి ఏపీకి తీసుకొచ్చిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై 31,081 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ కేసుల్లో రవాణాకు ఎన్‌డీపీఎల్ అక్రమ రవాణాకు ఉపయోగించిన 10,232 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు మంత్రి రవీంద్ర పేర్కొన్నారు. కల్తీ మద్యం స్కాంపై 13 ల్యాబ్‌లలో సిట్ అధికారులు పరిశీలించిన తర్వాతే విచారణ చేస్తున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో ఎన్నికల ముందు సంపూర్ణ మద్యనిషేధం అని చెప్పి తర్వాత రేట్లు పెంచారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో మద్యం ధర పెంచారని.. చాలా మంది ఈ ధరలు చెల్లించలేక జంగారెడ్డిగూడెం లాంటి చోట కల్తీ మద్యం తాగి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సరఫరాను నాడు అంతా ఒక మాఫియాలా చేశారని ఆరోపించారు. ములకల చెరువు కల్తీ మద్యం కేసులో వైసీపీ హయాంలో మంత్రులుగా పనిచేసిన వారు కూడా నిందితులుగా ఉన్నారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ఎక్కడ కల్తీ లిక్కర్ సరఫరా జరగకుండా నవోదయం పేరుతో క్యాంపెయిన్ చేస్తున్నామన్నారు.
జగన్ హయాంలో దశలవారీ మద్యం నిషేధమని చెప్పి తుంగలో తొక్కిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈ కేసులో ముద్దాయిల్లో విజయసాయి రెడ్డి ఒకరిగా ఉన్నారని ప్రస్తావించారు. కింగ్ పిన్, ఆయన వెనుక ఉన్న కింగ్ ఎవరో ఈ కేసులో బయటకు రావాలని చెప్పారు. రూ.3,500 కోట్ల స్కాంలో 360 రోజులయినా బెయిల్ ఇవ్వమని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని అన్నారు.
కేసుపై సిట్ అధికారులు విచారణ చేస్తున్నారని.. ఈ స్కాంలో రూ.3500 కోట్లు కుంభకోణం జరిగినట్లుగా తెలుస్తోందన్నారు. మద్యం ధర పెంచితే తాగరనే సాకుతో నాణ్యమైన మద్యాన్ని మందుబాబుల నుంచి దూరం చేశారని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక నాణ్యమైన మద్యాన్ని రూ.99లకే అందిస్తోందని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో తప్పు చేశారని.. నాటి ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధమైన విధానం మంచిది కాదని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.

# అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం




హైదరాబాద్, నేటిధాత్రి:
మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడాదారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80-90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారులలు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు. సింగరేణిలో జరిగిన అవినీతిని ఆధారాలతో బయటపెడితే బీజేపీ సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు కాపాడుతుందో తెలియడం లేదన్నారు.సింగరేణిలో జరుగుతున్న అరాచాకాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాలన్నారు. రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో సైనికుల్లా పోరాటం చేసిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియాలో అండగా నిలబడ్డ తమ్ముళ్లకు, చెల్లెలలకు, ఓటేసిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని కేటీఆర్ తెలిపారు. దాదాపు 700-800 వార్డుల్లో గెలుస్తామని భావించాం. 15 మున్సిపాలిటీల్లో మేం స్పష్టంగా గెలిచాం. మరో 37 మున్సిపాలిటీల్లో మాకు మంచి ఫలితాలు వచ్చి.. హంగ్ పరిస్థితి ఉంది. మా కార్యకర్తలు వీరోచితంగా పోడారు. గద్వాలలో ఒక వార్డులో నాలుగు సార్లు రీకౌంటింగ్ నిర్వహించారు. వర్ధన్నపేటలో పలుమార్లు రీకౌంటింగ్ చేయడంతో అక్కడ మా కార్యకర్తలు ధర్నా చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2020లో మున్సిపల్ ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ 122, కాంగ్రెస్ 4, భాజపా, 2, ఎంఐఎం 2 చోట్ల గెలిచాయి. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30శాతానికిపైగా వార్డులు గెలిచింది. మొత్తం మీద మంచి ఫలితాలు వచ్చినట్టు భావిస్తున్నాం. కొన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీ అధికారులను అడ్డంపెట్టుకుని విజయం సాధించింది.. డబ్బు, మద్యం పంపిణీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అధికార పార్టీ ఎన్ని అక్రమలు చేసినా.. ధైర్యంగా బీఆర్ఎస్‌కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు. సింగరేణి బొగ్గు కుంభకోణం బయటపెట్టిన తర్వాత కేతన్‌పల్లి మున్సిపాలిటీలో సీపీఐ కూడా మాతో కలిసి వచ్చింది. దీంతో అక్కడ విజయం సాధించాం. హంగ్ ఏర్పడిన చోట.. ఛైర్మన్ పీఠాలు కైవసానికి కాంగ్రెస్ అప్పుడే బేరసారాలు, కొనుగోళ్లు మొదలు పెట్టింది. కాంగ్రెస్, భాజపా రెండూ కుమ్మక్కయ్యాయి. సింగరేణిలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే సీపీఐ మాతో కలిసి రావాలి. కాంగ్రెస్, భాజపాను ఎండగట్టేందుకు కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతిస్తాం. సీపీఐ నేత కూనంనేని సాంబశివరావుకు ఫోన్ చేసి ఇదే విషయం చెప్పా. కాంగ్రెస్, భాజపాను ఎదుర్కొనే శక్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తాం. కలిసొచ్చే తటస్థులను కలుపుకొని పోయేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు.

# నాలుగు స్తంభాలాట రాజకీయాలు

## కొత్త తరానికి తలుపులు మూసే ధోరణి?

**సీనియర్ల ఆధిపత్యం – యువత నిరాశ**
ఏళ్ల తరబడి పదవులు నిర్వహించిన నాయకత్వం కొనసాగుతుండటం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం కాదు. కానీ అదే సమయంలో కొత్త తరానికి అవకాశాలు లేకపోవడం ప్రజల్లో ప్రశ్నలను రేకెత్తిస్తోంది. ఏళ్ల తరబడి పదవులు నిర్వహించిన నాయకత్వం కొనసాగుతుండటంపై యువతలో మిశ్రమ స్పందనలు కనిపిస్తున్నాయి. కొత్త తరానికి రాజకీయంగా ఎదగడానికి తగిన వాతావరణం కల్పించాలని కొందరు అభిప్రాయపడుతున్నారు. "పదవులు శాశ్వతం కావు.. మార్పు సహజం" అనే భావన ఇప్పుడు మరింతగా వినిపిస్తోంది.



వరంగల్ డెస్క్, నేటిధాత్రి.
పైకి వేర్వేరు పార్టీలు.. వేర్వేరు జెండాలు.. వేదికలపై పరస్పర విమర్శలు.. కానీ కీలక సందర్భాల్లో మాత్రం ఒకే దారిలో నడిచే రాజకీయ సంస్కృతి కనిపిస్తోందనే అభిప్రాయం స్థానిక వర్గాల్లో బలపడుతోంది. ఇది కేవలం యాదృచ్ఛికమా? లేక కొత్త నాయకత్వం ఎదగకుండా నిరోధించే ఒక మౌన అవగాహనమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజా సమస్యలపై బహిరంగంగా విభేదాలు వ్యక్తం చేస్తూనే, కొన్ని నిర్ణయాల్లో పరస్పర సమన్వయం కనిపిస్తోందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. దీనివల్ల యువతలో అసంతృప్తి పెరుగుతోందనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. స్థానిక రాజకీయాల్లో కొంతకాలంగా చర్చనీయాంశంగా మారిన పరిణామాలు గమనించదగినవిగా ఉన్నాయి. విభిన్న పార్టీలకు చెందిన కొందరు ప్రముఖ నాయకులు కీలక అంశాల్లో ఒకే విధమైన వైఖరి అవలంబిస్తున్నారనే అభిప్రాయాలు స్థానిక వర్గాల్లో వినిపిస్తున్నాయి. ప్రజా సమస్యలపై బహిరంగ వేదికల్లో విభేదాలు వ్యక్తమవుతున్నప్పటికీ, కొన్ని నిర్ణయాల్లో పరస్పర అవగాహన కనిపిస్తోందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ధోరణి కారణంగా కొత్త నాయకత్వానికి అవకాశాలు తగ్గుతున్నాయనే అభిప్రాయాన్ని కొంతమంది యువకులు వ్యక్తం చేస్తున్నారు.

**పేదల సమస్యలపై ఆందోళనలు..**
కొంతమంది స్థానికులు మరియు కార్యకర్తల వాదనల ప్రకారం, పేద వర్గాల సమస్యలు సరైన ప్రాధాన్యం పొందడం లేదని ఆవేదన వ్యక్తమవుతోంది. ఎదురు అభిప్రాయాలు వ్యక్తం చేసిన వారిపై పరిపాలనా ఒత్తిళ్లు వచ్చాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత వర్గాల నుండి అధికారిక స్పష్టీకరణ వెలువడాల్సి ఉంది.

**దేవాలయ వ్యవహారాల్లో రాజకీయ ప్రభావం?**
భక్తి, ఆధ్యాత్మికతకు కేంద్రాలైన దేవాలయాల పేరుతో రాజకీయ ప్రాభవ పోటీలు జరుగుతున్నాయన్న చర్చలు వినిపిస్తున్నాయి. దేవాలయాల పరిపాలనలో రాజకీయ ప్రభావం పెరుగుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అంశాలపై పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. భూముల వ్యవహారాలు, వసూళ్ల అంశాలపై సోషల్ మీడియాలో చర్చలు రగులుతున్నాయి. నిజానిజాలు వెలుగులోకి రావడం అత్యవసరం.

**సీనియర్ల ఆధిపత్యం – యువత నిరాశ**
ఏళ్ల తరబడి పదవులు నిర్వహించిన నాయకత్వం కొనసాగుతుండటం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం కాదు. కానీ అదే సమయంలో కొత్త తరానికి అవకాశాలు లేకపోవడం ప్రజల్లో ప్రశ్నలను రేకెత్తిస్తోంది. ఏళ్ల తరబడి పదవులు నిర్వహించిన నాయకత్వం కొనసాగుతుండటంపై యువతలో మిశ్రమ స్పందనలు కనిపిస్తున్నాయి. కొత్త తరానికి రాజకీయంగా ఎదగడానికి తగిన వాతావరణం కల్పించాలని కొందరు అభిప్రాయపడుతున్నారు.
"పదవులు శాశ్వతం కావు.. మార్పు సహజం" అనే భావన ఇప్పుడు మరింతగా వినిపిస్తోంది.

**నిశ్శబ్దం ముందు హెచ్చరిక..**
ప్రజల్లో అసంతృప్తి మొదట నిశ్శబ్దంగా మొదలవుతుంది. ఆ తర్వాత అది ప్రశ్నగా మారుతుంది. చివరికి తీర్పుగా మారుతుంది. రాజకీయాలు వ్యక్తిగత ఆధిపత్యానికి పరిమితమైతే, ప్రజాస్వామ్యం బలహీనపడుతుంది. రాజకీయాలు ప్రజల ఆశలతో నడిస్తేనే వ్యవస్థ బలపడుతుంది. మార్పు కోసం ఎదురు చూస్తున్న కళ్లను రాజకీయాలు ఇకపై పట్టించుకుంటాయా? లేక నాలుగు స్తంభాలాట మరింత కాలం కొనసాగుతుందా?


**ప్రజాస్వామ్యంలో తుది తీర్పు ప్రజలదే..**
పేదల సమస్యల పట్ల సున్నితత్వం లేకుండా వ్యవహరిస్తే ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. వ్యక్తిగత



ప్రయోజనాల కోసం రాజకీయాలు చేస్తే ప్రజలు తగిన సమయంలో స్పందిస్తారనే సంకేతాలు కనిపిస్తున్నాయి.

**చాలదా అనుభవించిన పదవులు?**
అన్ని విధాలుగా స్థిరపడ్డ నాయకత్వం మరోసారి ఆలోచించాల్సిన సమయం రాలేదా? కొత్త తరానికి, కష్టపడి ఎదగాలని చూస్తున్న వారికి అవకాశం ఇవ్వడం ప్రజాస్వామ్యానికి మేలు కాదా? యువత ఆవేశంతో నాలుగు మాటలు మాట్లాడితే, అదే ఆవేశంతో ప్రతిస్పందించడం రాజకీయ పరిపక్వతా? లేక పోటాపోటీ ఆవేశ రాజకీయాల ఆరంభమా నాయకత్వం అంటే కేవలం అధికారాన్ని నిలబెట్టుకోవడం కాదు.. భావోద్వేగాలను సమతుల్యం చేయడం కూడా. విమర్శలను అణచడం కాదు, వినడం – అదే ప్రజాస్వామ్య బలం. పోటీ రాజకీయాలు సహజమే.. కానీ ప్రతీకార రాజకీయాలు అవసరమా?
మార్పును అడ్డుకోవడం కంటే మార్పుకు మార్గం చూపడం నాయకత్వానికి గొప్ప గుర్తింపు. ప్రజాస్వామ్యంలో శాశ్వతం వ్యక్తులు కాదు. విలువలు.
అవకాశం ఇవ్వడం ఓటమి కాదు.. అది పెద్దమనసు. తుది నిర్ణయం రాబోయే ఎన్నికల్లో ప్రజల చేతుల్లోనే ఉంటుందని రాజకీయ పరిశీలకులు గుర్తుచేస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ బలపడింది



- ఎక్కువ ఓట్లు..సీట్లు సాధించుకోగలిగాం
- కరీంనగర్, నిజామాబాద్ కైవసం చేసుకుంటున్నాం
- ఫలితాలపై మీడియాతో రామచంద్రరావు

హైదరాబాద్, నేటిధాత్రి:
మున్సిపల్ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. గణనీయంగా ఓట్లు సాధించామని, పలుచోట్ల సీట్లు గెలిచామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలిటీల్లో భాజపా నిలిచింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లు కైవసం చేసుకో బోతున్నాం. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్‌లో మా పార్టీ అభ్యర్థులే ఛైర్మన్లు అవుతారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్రుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటాం అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదు. మొత్తం వార్డులు, డివిజన్లు కలిపి 350 సీట్లు గెలుస్తున్నాం. త్రిముఖ పోరులో భాజపాకు కొంత నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఒక డివిజన్, అశ్వారావుపేటలో ఒక వార్డు గెలిచాం. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదు.. అనేక చోట్ల హంగ్ వచ్చింది. తెలంగాణ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. భాజపాను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లీస్ కలిసి పని చేశాయి. అందుకే బీఆర్ఎస్ ఇన్ని సీట్లు గెలవగలిగింది. హంగ్ వచ్చిన చోట భాజపా ఎవ్వరికీ మద్దతు ఇవ్వదు. హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉంది. తెలంగాణ ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారు. కచ్చితంగా అధికారంలోకి వస్తాం. మేం ఎవ్వరికీ మద్దతు ఇవ్వం. కానీ మాకు ఎవరైనా మద్దతు ఇస్తామంటే తీసుకుంటాం అని రామచందర్‌రావు తెలిపారు. భవిష్యత్ ఎన్నికల్లో మరింతగా ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు.

# కొత్తగూడెంలో హంగ్ పరిస్థితి

## సిపిఐకి ఓపెన్‌గా మద్దతు తెలిపిన కేటీఆర్



హైదరాబాద్, నేటిధాత్రి:
కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో హంగ్ ఏర్పడిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అసక్తికర కామెంట్స్ చేశారు. కొత్తగూడెంలో మాతో కలిసొస్తే సీపీఐకి అన్ కండిషనల్ సపోర్ట్ చేస్తామని కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 60 స్థానాలకు గానూ సీపీఐకి 22, కాంగ్రెస్‌కు 22, బీఆర్ఎస్‌కు 8, బీజేపీ, సీపీఎం పార్టీలకు చెరో స్థానం దక్కింది. మిగతా ఆరు చోట్ల ఇండిపెండెంట్లు విజయం సాధించారు. దీంతో అక్కడ హంగ్ ఏర్పడింది. ఇప్పుడు మేయర్ పదవి దక్కాలంటే సీపీఐకి ఇంకా 9 స్థానాలు అవసరం. ఎమ్మెల్యే కూనమనేని ఎక్స్ ఆఫీసియో ఓటుతో పాటు బీఆర్ఎస్ 8 ఓట్లు కలిస్తే కొత్తగూడెం మేయర్ పీఠం సీపీఐకి దక్కే అవకాశముంది. ఇవాళ సింగరేణిని కాంగ్రెస్, బీజేపీలు కలిసి దోచుకుంటున్నాయి. సింగరేణిలో దోపిడిని అడ్డుకోవడంలో మాతో కలిసొస్తే సీపీఐకి మద్దతిస్తామని కేటీఆర్ అన్నారు. ఇవాళ సింగరేణిలో దోపిడీ జరుగుతుంటే కేంద్రంలో ఉన్న బీజేపీ పట్టించుకోవట్లేదు. అంటే ఈ రెండు పార్టీలు కలిసే సింగరేణిని దోచుకుంటున్నాయి. సింగరేణిలో జరుగుతున్న స్కాంలు, దుర్మార్గాలకు అడ్డు కట్ట వేయాలంటే మేం సీపీఐతో కలిసొస్తామని కూనమనేనికి ఓపెన్ ఆఫర్ ఇచ్చామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

# కొత్తగూడెం కార్పోరేషన్‌లో కమ్యూనిస్టుల హవా



- అత్యధిక స్థానాలతో ముందంజలో సిపిఐ
- హంగ్ ఏర్పడడంతో క్యాంప్ రాజకీయాలు మొదలు

భద్రాద్రికొత్తగూడెం, నేటిధాత్రి:
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వేదికగా ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకోగా, కొత్తగూడెం కార్పొరేషన్‌లో మాత్రం సీపీఐ అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇక్కడ ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో ఇప్పటికే క్యాంపు రాజకీయాలు వేడెక్కాయి. మొత్తం 60 డివిజన్లు ఉన్న కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ మిత్రపక్షాలతో కలిసి 25 స్థానాల్లో విజయం సాధించి ముందంజలో ఉంది. అధికార కాంగ్రెస్ పార్టీ 21 డివిజన్లను కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ 9 స్థానాల్లో గెలుపొంది కింగ్ మేకర్‌గా మారింది. బీజేపీ, సీపీఎం తలో స్థానాన్ని గెలుచుకోగా, ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. స్వతంత్రులలో ముగ్గురు ఇప్పటికే సీపీఐకి మద్దతు ప్రకటించే అవకాశం ఉండటంతో ఎర్రజెండా పీఠం ఎక్కే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. కార్పొరేషన్ పీఠాన్ని దక్కించుకోవడానికి సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. తమ అభ్యర్థులు చేజారిపోకుండా ఉండేందుకు సీపీఐ ఇప్పటికే క్యాంపు రాజకీయాలకు తెరలేపింది. మరోవైపు, బీఆర్ఎస్ గెలిచిన 9 స్థానాలు ఇక్కడ అత్యంత కీలకం కానున్నాయి.
కాంగ్రెస్‌తో ఉన్న విభేదాల దృష్ట్యా బీఆర్ఎస్ శ్రేణులు సీపీఐకి మద్దతు ఇచ్చే దిశగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. పాల్వంచ మున్సిపాలిటీని కొత్తగూడెంలో విలీనం చేసిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికలు కావడంతో ఈ విజయం అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది.ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని ఏడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ వన్ సైడ్ విజయాలను నమోదు చేసింది. అయితే ఫలితాల వెల్లడి సమయంలో కొన్ని చోట్ల రీకౌంటింగ్ వివాదాలు తలెత్తాయి. ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థి కేవలం 3 ఓట్ల తేడాతో ఓడిపోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయిన చోట రీకౌంటింగ్ నిర్వహిస్తూ, తమకు అవకాశం ఇవ్వడం లేదని బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. వైరా, సత్తుపల్లి, కల్లూరులో కూడా ఇదే తరహా వివాదాలు కొనసాగుతున్నాయి.

# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ

**▶▶జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, నేటిధాత్రి:** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలోహోఓట్ల లెక్కింపు ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్,బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని బెల్లంపల్లి ఎ.సి.పి. రవికుమార్,మున్సిపల్ కమిషనర్ సంపత్,చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ లతో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో ఒక ఇబ్బందిగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఓట్ల లెక్కింపు కొరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 66 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు,132హోహోమంది కౌంటింగ్ సహాయకులు, బెల్లంపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 19 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు,37హోహోమంది కౌంటింగ్ సహాయకులు, చెన్నూరు మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 10 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు,20హోహోమంది కౌంటింగ్ సహాయకులు, క్యాతనపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 24 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు,48హోహోమంది కౌంటింగ్ సహాయకులు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 9 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18హోమంది కౌంటింగ్ సహాయకులను రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు.ఓట్ల లెక్కింపుహోహోప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధిలో విద్యే మౌలిక శక్తిగా నిలుస్తుంది

**ఐజేయూ ఆధ్వర్యంలో పదోవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ**



**కొత్తగూడ, నేటిధాత్రి:** సమాజ అభివృద్ధిలో విద్యే మౌలిక శక్తిగా నిలుస్తుంది అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజే ( ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు...శుక్రవారం నాడు కొత్తగూడ మండలం ఐజేయు కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడ మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు... ఐజేయు కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్.కె. సల్మాన్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్,మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ,పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు నెల్లుట్ల భాస్కర్, ట్రైబల్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ ,గూడూరు మండలం అధ్యక్షులు యకంబ్రం,జిల్లా నాయకులు కరుణాకర్‌రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్య అనేది వ్యక్తి జీవితాన్నే కాదు, సమాజ భవిష్యత్తును మార్చే శక్తివంతమైన ఆయుధమని తెలిపారు. ఉపాధ్యాయులు ఎటువంటి స్వార్థం లేకుండా విద్యార్థుల కోసం తమ జీవితాలను అంకితం చేస్తున్నారని ప్రశంసించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో చదువుకుంటే తప్పకుండా విజయ శిఖరాలను చేరుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థుల అవసరాలను ముందుగానే గుర్తించి వారికి అవసరమైన సామాగ్రిని అందించడం జర్నలిస్ట్ సంఘం సేవాభావానికి నిదర్శనమని.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు చదువుపై మరింత దృష్టి పెట్టేలా ప్రోత్సహించిందని మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ అభినందించారు.సమాజానికి వార్తలు అందించడమే కాకుండా,



భవిష్యత్ తరాలకు వెలుగు చూపే కార్యక్రమాలు చేపడుతూ టీయూడబ్ల్యూజే--ఐజేయూ సంస్థ ఆదర్శంగా నిలుస్తోందని , విద్యాభివృద్ధి లక్ష్యంగా జర్నలిస్టులు చేపడుతున్న ఈ తరహా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెల్లుట్ల భాస్కర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా నాయకులు పాలడుగు శ్రీధర్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరశురాములు, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, దేసూ వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, గంగిశెట్టి రాకేష్ వర్మ, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, ఉబ్బని శ్రీహరి, దామెర అశోక్, బిక్షపతి, దేవేందర్, సుధాకర్, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ చికిత్సలో ఇమ్యునోథెరపీ వినియోగంపై లోక్‌సభలో ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రశ్న



**తిరుపతి, నేటిధాత్రి:** దేశంలో రోజురోజుకీ క్యాన్సర్ మహమ్మారి పెరుగుతున్న నేపథ్యంలో క్యాన్సర్ చికిత్సలో ఇమ్యునోథెరపీ వినియోగంపై తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి శుక్రవారం పార్లమెంట్‌లో కీలకమైన ప్రశ్నను లేవనెత్తారు. ప్రభుత్వ ఆమోదిత వైద్య మార్గదర్శకాల ప్రకారం ఇమ్యునోథెరపీకి అనుమతి ఉందా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ చికిత్స అందుబాటులో ఉందా, అలాగే దీనికి సంబంధించిన ప్రోటోకాల్స్, రోగుల అర్హత ప్రమాణాలు, పర్యవేక్షణ వ్యవస్థల వివరాలు ఏమిటి అనే అంశాలపై ఆయన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖను ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఇండియన్ కౌన్సిల్ అఫ్ మెడికల్ రీసెర్చ్ ఊపిరితిత్తుల క్యాన్సర్ చికిత్స, పాలియేటివ్ కేర్‌కు సంబంధించి శాస్త్రీయ పరిశోధనలు, క్లినికల్ ట్రయల్స్, నిపుణుల అధ్యయనాలు మరియు అంతర్జాతీయ ప్రమాణాలను ఆధారంగా చేసుకుని జాతీయ స్థాయి మార్గదర్శకాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ మార్గదర్శకాలు క్యాన్సర్ నిర్ధారణ, చికిత్స, ఉపశమన సంరక్షణకు ప్రామాణికమైన, శాస్త్రీయ విధానాన్ని నిర్దేశిస్తాయని తెలిపారు. దేశవ్యాప్తంగా చికిత్సలో ఏకరీతిని తీసుకురావడం, నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యమని వెల్లడించారు. మొత్తం 15 సిఫారసులతో రూపొందించిన ఈ మార్గదర్శకాలలో అనుకూల రోగులలో కీమోథెరపీ మాత్రమే ఇవ్వడం కంటే ఇమ్యునోథెరపీని మాత్రమే లేదా ఇతర ఔషధాలతో కలిపి ఇవ్వడం మెరుగైన ఫలితాలను ఇస్తుందని సూచించినట్లు మంత్రి తెలిపారు. అవసరమైన మౌలిక వసతులు, శిక్షణ పొందిన వైద్య నిపుణులు, ఆమోదిత ఔషధాలు అందుబాటులో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ తృతీయ శ్రేణి ఆసుపత్రుల్లో ఇమ్యునోథెరపీ సేవలు అందిస్తున్నట్లు కేంద్రం పేర్కొంది. రోగుల అర్హత ప్రమాణాలు, చికిత్స విధానాలు, దుష్ప్రభావాల పర్యవేక్షణ విధానం ఫలితాల సమీక్షకు సంబంధించిన విధివిధానాలు జాతీయ స్థాయి ఊపిరితిత్తుల క్యాన్సర్ సాక్ష్యాధార మార్గదర్శకాలలో స్పష్టంగా పొందుపరచినట్లు వెల్లడించారు. లోక్‌సభలో ఈ అంశాన్ని ప్రస్తావించిన ఎంపీ గురుమూర్తి, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో ఆధునిక వైద్య పద్ధతులు సామాన్యులకు అందుబాటులోకి రావాలని, ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ చికిత్స మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# బేకరీలో పనితో ప్రారంభం




**▶▶పలమనేరు ప్రజల్లో అనుమానాలు -- అధికారుల నిఘాపై డిమాండ్.......**

**▶▶కోట్ల దానధర్మాల దాకా**

**పలమనేరు , నేటిధాత్రి:**పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో ఒక వ్యక్తి ఆర్థిక వ్యవహారాలపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. తమిళనాడు రాష్ట్రం నుంచి పొట్టకూటి కోసం వచ్చి స్థానికంగా బేకరీలో పని చేస్తూ జీవితం ప్రారంభించిన వ్యక్తి, ప్రస్తుతం కోట్ల రూపాయల వ్యయంతో దేవాలయ నిర్మాణాలు, అన్నదాన కార్యక్రమాలు, భక్తుల కోసం బస్సు సౌకర్యాలు కల్పిస్తూ దానధర్మాలు నిర్వహించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది.స్థానికుల కథనం ప్రకారం, గుడి నిర్వహణ కమిటీని పక్కనపెట్టి అన్ని కార్యక్రమాలు తానే నిర్వహిస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో అతనిపై కేసులు ఉన్నాయన్న సమాచారం కూడా ప్రచారంలో ఉంది. కుటుంబ వ్యవహారాల విషయంలోనూ వివాదాలు ఉన్నాయనే ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజల్లో మెప్పు పొందేందుకు విహారయాత్రలు, దేవాలయ దర్శనాల కోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేయడం, సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయడం, వివిధ సందర్భాల్లో ఆర్థిక సహాయం అందించడం వంటి చర్యల వెనుక అసలు నిధుల మూలం ఏమిటనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. “ఇంత భారీ స్థాయిలో ఖర్చు చేయడానికి డబ్బు ఎక్కడి నుంచి వస్తోంది?” అనే సందేహం స్థానికంగా చర్చనీయాంశమైంది.దేవాలయాలకు కూరగాయల సరఫరా, అన్నదానాలు, గుడి నిర్మాణాలు వంటి కార్యక్రమాల పేరుతో అక్రమాలు జరుగుతున్నాయా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. కొంతమంది సామాజిక కార్యకర్తలు, “అవినీతి లేదా అక్రమాలు ఉంటే సంబంధిత దర్యాప్తు సంస్థలు ప్రత్యేక దృష్టి పెట్టాలి” అని అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ అధికారులు ఈ అంశంపై నిఘా పెట్టాలని, అవసరమైతే సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. భవిష్యత్తులో దైవ కార్యక్రమాల పేరుతో ఎలాంటి అన్యాయాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఇక ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తి స్పందన ఏమిటి? అధికారుల చర్యలు ఎలా ఉంటాయి? అన్నది వేచి చూడాల్సి ఉంది....

# సీఎం కప్ తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలు

**▶▶పోటీలకు ఎంపికైన నారాయణ స్కూల్ విద్యార్థిని ప్రీధ్య**




**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ప్రీధ్య రాష్ట్రస్థాయి సీఎం కప్ తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు శుక్రవారం పాఠశాల ప్రిన్సిపల్ స్రవంతి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదానంలో నిర్వహించినటువంటి సీఎం కప్ జిల్లాస్థాయి తైక్వాండో పోటీల్లో మా పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ప్రీధ్య సబ్ జూనియర్ -33 కేజీ బాలికల విభాగంలో పాల్గొని బంగారు పతకం సాధించి ఫిబ్రవరి 18 19 వ తేదీలలో హైదరాబాదులో గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్నటువంటి రాష్ట్రస్థాయి సీఎం కప్ తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ వెంకటస్వామి.ఏజీఎం ఎనాలోసిస్ట్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 3 వార్డు కౌన్సిలర్ గా బిఆర్ఎస్ విజయం



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండల్ 3 వార్డు కౌన్సిలర్ గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిపై 85 ఓట్ల మెజార్టీతో జాజుల శ్రీకాంత్ ఎరుకల విజయం సాధించడం జరిగింది. ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, ఎరుకల కులానికి చెందిన,ఎరుకల ముద్దు బిడ్డ కోహీర్ మండలంలోని 16 కౌన్సిలర్ల లో అతి చిన్న వయస్సు అయిన జాజుల శ్రీకాంత్ ఒక కౌన్సిలర్ గా విజయం సాధించడం ఎంతో గర్వకారణం. ఇంక భవిష్యత్ లో ఎన్నో విజయాలు, పదవులు సాధించాలని కోరుకుంటూ. కౌన్సిలర్ గా విజయం సాధించిన శ్రీకాంత్ గారికి శుభాకాంక్షలు

# ముక్కోటి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు చంద్రగిరి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**చంద్రగిరి శాసనసభ్యులు పూర్తి నాని ని సతీ సమేతంగా తొండవాడ ముక్కోటి ఆలయ ధర్మకర్త ఇందుమౌళి రెడ్డి ఆదేశాల మేరకు ముక్కోటి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వానం...**

**చంద్రగిరి, నేటిధాత్రి:** తొండవాడ ముక్కోటిలో వైభవంగా జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ చంద్రగిరి శాసనసభ్యులు పులవర్తి నాని ని సుధా రెడ్డి ని తొండవాడ ముక్కోటి ఆలయ ధర్మకర్త మొగిలి ఇందుమౌళి రెడ్డి ఆదేశాల మేరకు తొండవాడ ఎన్ డి ఏ కూటమి నాయకులు కలిసి ముక్కోటి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు,తొండవాడ ముక్కోటి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే కీలక వేడుకలకు సతీ సమేతంగా విశిష్ట అతిథిగా విచ్చేయాలని తొండవాడ ఎన్డీఏ కూటమి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో, తొండవాడ టిడిపి సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉమామహేశ్వర్ రెడ్డి, తొండవాడ యువ నాయకులు బొందు మహేష్ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం జనసేన సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి పాల్గొన్నారు...

# మహాశివరాత్రి సందర్భంగా రామలింగేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకలు



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన కాకతీయుల నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అదేవిధంగా ఈనెల 15 ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పునరస్కరించుకొని రామాలయంలో కొలువుతీరిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి ఉదయం ఐదు గంటల నుండి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ప్రత్యేక అర్చనలు అభిషేకాలు నిర్వహించబోతున్నామని ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూలా శ్రీనివాస్ గౌడ్ బటిక స్వామి మాదాసు అర్జున్ మాదాసు మొగిలి బూర రాజగోపాల్ ఉయ్యాల బిక్షపతి దైవాల భద్రయ్య పాండవుల భద్రయ్య మోటుపోతుల రాజన్న గౌడ్ తదితర సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# చేవెళ్ల పీఠం కాంగ్రెస్ కైవసం

**మున్సిపల్ చైర్పర్సన్ గా దేవర సమతా వెంకట్ రెడ్డి**

**ఎన్నికల్లో 11 స్థానాలతో చైర్మన్ పీఠం కాంగ్రెస్ సొంతం**

**4 బిఆరెస్, 3 బీజేపీ స్థానాలను గెలుచుకుంది**

**పోలీసు బలగాల బద్రత మధ్య సజావుగా కౌంటింగ్**




**చేవెళ్ల, నేటిధాత్రి:** చేవెళ్ల మున్సిఫోల్ లో కాంగ్రెస్ విజయ దంక మోగించింది. హంగ్ ఏర్పడుతుందనుకున్న అంచనాలను తారుమారు చేసి అనుహ్యంగా కాంగ్రెస్ 11 స్థానాలను గెలుచుకుని చైర్మన్ పీఠం కైవసం చేసుకుంది. చేవెళ్ల మున్సిపాలిటీలో 18 వార్డులకు నిర్వహించిన ఓట్ల లెక్కింపు ఫలితాలలో కాంగ్రెస్ 11స్థానాలు గెలుపొందగా,బిఆరెస్ 4 స్థానాలు, బీజేపీ 3 స్థానాలలో గెలుపును సొంతం చేసుకున్నాయి. దీంతో మెజారిటీ స్థానాలను గెలుచుకున్న కాంగ్రెస్, చైర్మన్ పీఠం తన ఖాతాలో వేసుకుంది. గెలిచిన అభ్యర్థులకు ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

**చేవెళ్ల మున్సిపల్ ఛైర్ పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి.....** చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో హోరహోరిగా సాగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 11 మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుని 16వ వార్డు నుండి బరిలో నిలిచి 801అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ఆ పార్టీ చైర్మన్ అభ్యర్థి దేవర సమతా వెంకట్ రెడ్డి చేవెళ్ల మున్సిపల్ ఛైర్పర్సన్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సమతారెడ్డి మాట్లాడుతూ ముందుగా తనను భారీ మెజారిటీతో గెలిపించిన చేవెళ్ల ప్రజలకు చైర్మన్ సమతా వెంకట్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. చేవెళ్ల మున్సిపాలిటీని జిల్లాలో ఆదర్శవంతమైన అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

చేవెళ్ల మున్సిఫోల్ లో గెలిచిన వివిధ పార్టీల వార్డు కౌన్సిలర్లు వీరే.. 1. వ వార్డు దూత మల్లేష్ (బిఆరెస్)
2. వ వార్డు డప్పు సువర్ణ చందు (బిఆరెస్) 3. వ వార్డు కరికే మీనాక్షి (బీజేపీ)4. వ వార్డు మాధవి యాదిరెడ్డి (కాంగ్రెస్)
5. వ వార్డు శ్రీనివాస్ రెడ్డి (బిఆరెస్)6. వ వార్డు సూచిత ( కాంగ్రెస్)7. వ వార్డు కుర్వ మంగమ్మ (బిఆరెస్)
8. వ వార్డు గోపాల్ రెడ్డి (కాంగ్రెస్)9. వ వార్డు తాళ్లపల్లి నర్సింలు (కాంగ్రెస్)10. వ వార్డు పెద్దోళ్ల దయాకర్ (బీజేపీ)
11. వ వార్డు పైండ్ల మధుసూదన్ రెడ్డి (కాంగ్రెస్)12. వ వార్డు మనీషా అనంత్ రెడ్డి (బిజెపి)13. వ వార్డు కేసారం రాములు (కాంగ్రెస్)14. వ వార్డు మద్దెల శ్రీను (కాంగ్రెస్)
15. వ వార్డు బండారి శైలజ ఆగిరెడ్డి (కాంగ్రెస్)16. వ వార్డు దేవరా సమతా వెంకట్ రెడ్డి (కాంగ్రెస్)17. వ వార్డు కృష్ణ నాయక్ (కాంగ్రెస్)18. ?వ వార్డు మంగళి కళ్యాణి యాదగిరి (కాంగ్రెస్) :మొత్తం కాంగ్రెస్ 11, బిఆరెస్ 04, బీజేపీ 03 స్థానాలు గెలుపొందాయి. ముందుగా కౌంటింగ్ వద్ద ఎలాంటి అవంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. ఓట్ల లెక్కింపు అధికారుల పర్యవేక్షణలో ప్రశాంత వాతావరణంలో జరిగింది.

# 108 అత్యవసర వాహనాల ఆకస్మిక తనిఖీ

**▶▶ సేవల్లో లోపాలు లేకుండా సిద్ధంగా ఉండాలి -- సిబ్బందికి సూచనలు**

**▶▶ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్, జిల్లా మేనేజర్ బత్తిని మహేష్**



**కొత్తగూడ, నేటిధాత్రి:** కొత్తగూడ, గంగారం, గూడూరు మండలాల్లో పనిచేస్తున్న 108 అత్యవసర అంబులెన్స్ వాహనాలను ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్ మరియు జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాల్లో ఉన్న మెడిసిన్‌ల ఎక్స్‌పైరీ తేదీలు, అత్యవసర వైద్య పరికరాలు, రికార్డులు మరియు లాగ్‌బుక్‌ను సమగ్రంగా పరిశీలించారు. సేవల విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. అలాగే ఈఎంటీ మహేందర్, శ్రీనివాస్, కవిత మరియు పైలట్ వెంకటేష్, సందీప్, నగేష్‌లను సేవల నిర్వహణ, స్పందన సమయం, వాహన నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాల్ వచ్చిన వెంటనే 30 సెకన్లలో వాహనాన్ని స్టార్ట్ చేసి సంఘటన స్థలానికి బయలుదేరేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన అత్యవసర సేవలు అందించాలన్నారు.

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ ఆకస్మిక దాడులు.



**నల్లబెల్లి, నేటిధాత్రి:** అక్రమంగా నాటు సారును తయారు చేస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నందిగామ, రేలకుంట గ్రామాలలో జిల్లా, రాష్ట్ర టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి గుడుంబా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ దాడులలో 800 లీటర్ల చక్కెర పానకం ధ్వంసం చేసి 15 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని భవిష్యత్తులో నాటు సారును తయారు చేస్తే పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ దాడులలో జిల్లా టాస్క్ ఫోర్స్ రమేష్ చందర్, స్టేట్ టాస్క్ ఫోర్స్ సిఐ నాగరాజు, ట్రైనీ ఎస్ఐ నరేష్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హంగ్ ఏర్పడిన కేసముద్రం మున్సిపల్ ఫలితాలు.

▶▶మళ్లీ ఉత్కంఠ రేపుతున్న ప్రజల తీర్పు...

▶▶కాంగ్రెస్8..... బిఆర్ఎస్8

▶▶మున్సిపల్ పీఠం ఎవరికి దక్కుతుందో...




కేసముద్రం నూతన మున్సిపాలిటీ ఎన్నికలలో విజేతలు..

1వ వార్డు జాటోత్ సుజాత– హరీష్ (బిఆర్ఎస్)
2వ వార్డు బానోత్ సునీతవెంకన్న (కాంగ్రెస్)
3వ వార్డు దారావత్ కిషోర్ నాయక్ (కాంగ్రెస్)
4వ వార్డు దూడపాక కృష్ణ (బిఆర్ఎస్)
5వ వార్డు పురం రాజమణి – రమేష్ (బిఆర్ఎస్)
6వ వార్డు పాయిరాల శరత్ (బిఆర్ఎస్)
7వ వార్డు రావుల వినయ్ రెడ్డి (బిఆర్ఎస్)




8వ వార్డు కనుకుల సుభద్ర – రాంబాబు ( కాంగ్రెస్)
9వ వార్డు వేముల భారతి– శ్రీనివాస్ రెడ్డి (కాంగ్రెస్)
10వ వార్డు మేకల శారద– సురేష్ (బిఆర్ఎస్)











11వ వార్డు ఆగే రాము (బిఆర్ఎస్)
12వ వార్డు తరాల వీరేష్ (కాంగ్రెస్)
13వ వార్డు డాక్టర్ అల్లం రమ – నాగేశ్వర్ రావు





14వ వార్డు బానోత్ అరుణకుమారి– దేవేందర్ (బిఆర్ఎస్)
15వ వార్డు బానోత్ విజయ– బద్య ( కాంగ్రెస్)
16వ వార్డు వల్లందాస్ ఉమా – రవి (కాంగ్రెస్)
కాంగ్రెస్..08..బిఆర్ఎస్.08...మొత్తం 16 వార్డులకు గాను గెలుపొందిన అభ్యర్థులు

# బండారి సూర్యప్రకాష్ సీఈఓ పుట్టినరోజు వేడుకలు



**గణపురం నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో మంద మహేష్ ఆధ్వర్యంలో గణపురం బండారి రాజయ్య కుమారుడు బండారి సూర్య ప్రకాష్ హన్మకొండ చక్రవర్తి ఆస్పటల్ కు సి ఈ ఓ గా విధులు నిర్వహిస్తున్నారు వారి పుట్టినరోజు కేకు కట్ చేసి స్వీటు పంచి పెట్టారు ఎంతో ఘనంగా నిర్వహించారు పేద ప్రజలు అనారోగ్యం కారణంగా హాస్పటల్ కు చికిత్స కోసం వెళితే ఆదుకునే వ్యక్తి వారి పుట్టిన రోజు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది



అని గ్రామ యూత్ అన్నారు ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు వెంకట్ పోశాల మహేష్ మార్క కుమార్ మార్క మనోహర్ సామర్ల నాగరాజు అంజి రిషి హర్షవర్ధన్ ప్రేమ్ కుమార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై అవగాహన ర్యాలీ



**కొత్తగూడ, నేటిధాత్రి:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచనల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలో సైబర్ నేరాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మీర్జా మున్వర్ బేగ్ మాట్లాడుతూ.. సైబర్ నేరాలు ప్రధానంగా ఇంటర్నెట్ కంప్యూటర్ ల్యాప్టాప్ లు మొబైల్ , సోషల్ మీడియా సాధనాల ద్వారా నేరాలు జరిగే అవకాశం ఉంటుందని ఈ యొక్క నేరాలు రకరకాల విధంగా వినియోగదారుల మోసాలకు పాల్పడే అవకాశం ఉంటుందని ప్రధానంగా నకిలీ లింకుల ద్వారా డబ్బులు కాజేయడం ఇతరుల ఖాతాలో చొరబడటం వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగ పరచడం చేస్తూ ఉంటారన్నారు. ఈ యొక్క నేరాల వలన వినియోగదారులు ఆర్థిక నష్టం వ్యక్తిగత సమాచారాన్ని కోల్పోవడం మానసిక ఒత్తిడి అలాగే సమాజంలో ఒక భయాందోళన కు లోనయ్యే అవకాశాలు కూడా చాలా ఉంటాయని అన్నారు. రోజురోజుకు సైబర్ నేరాలు జరుగుతున్న దృష్ట్యా ఈ యొక్క మోసాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండటం అలాగే అపరిచిత లింకులపై క్లిక్ చేయకుండా ఉండటం వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు చేరవేయకుండా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉన్నదని అనుమానాస్పదంగా దృష్టికి వచ్చిన యెడల సైబర్ క్రైమ్ బ్రాంచ్ పోలీస్ అధికారులకు అలాగే 1930 నెంబర్కు ఫోన్ చేసి సమాచారం అందించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కే యాదగిరి తహసిల్దార్ రాజు స్థానిక సర్పంచ్ సిద్ధబోయిన భాగ్యమ్మ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుపతిలో ఇమ్మాడి సిల్వర్ జ్యువలరీ గ్రాండ్ ఓపెనింగ్




**తిరుపతి, నేటిధాత్రి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో ప్రముఖ వెండి ఆభరణాల సంస్థ 'ఇమ్మాడి సిల్వర్ జ్యువలరీ' తన నూతన షోరూమ్‌ను అత్యంత వైభవంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి



షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తిరుపతి వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంలో నూతన వెండి ఆభరణాలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు, వినియోగదారులకు నమ్మకమైన సేవలు అందించాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో ఇమ్మాడి సిల్వర్ జ్యువలరీ యాజమాన్యం, స్థానిక ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో వినియోగదారులు పాల్గొన్నారు...

# బి ఆర్ ఎస్ పార్టీ జహీరాబాద్--కోహిర్ మున్సిపల్ కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మున్సిపాలిటీలో టి డి ఆర్ ఎస్పార్టీ తరపున విజయం సాధించిన మున్సిపల్ కౌన్సిలర్లకు, ప్రజలకు, పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే మాణిక్‌రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల నమ్మకంతో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం ప్రజాస్వామ్యానికి గొప్ప బలం అని అన్నారు. కోహిర్ మున్సిపాలిటీలో పార్టీకి వచ్చిన విజయాలు ప్రజల అభివృద్ధి ఆకాంక్షలకు నిదర్శనమని పేర్కొన్నారు. కోహిర్ పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి అంశాలపై కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా పనిచేయాలని, మున్సిపాలిటిని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కౌన్సిలర్లు చొరవ చూపాలని అన్నారు. కోహిర్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశలను నెరవేర్చేలా కలిసి పనిచేస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నాఇదిగో గ్యాప్ లేకుండా, న్యూస్ స్టైల్‌లో పెద్దగా రాసిన కథనం కోహిర్––జహీరాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించిన కౌన్సిలర్లకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అలాగే పార్టీపై నమ్మకం ఉంచిన ప్రజలకు ఎమ్మెల్యే మాణిక్‌రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ... మున్సిపాలిటీల అభివృద్ధే లక్ష్యంగా కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పట్టణాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని, కోహిర్––జహీరాబాద్ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా పనిచేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత బలంగా ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సాధించిన విజయం ప్రజల ఆశీర్వాదానికి నిదర్శనమని, ఇది భవిష్యత్తులో మరింత అభివృద్ధికి దోహదపడుతుందని ఎమ్మెల్యే మాణిక్‌రావు తెలిపారు.

# జహీరాబాద్ 28వ వార్డ్ బీజేపీ అభ్యర్థి బొగ్గుల సంతోష్ విజయం

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మున్సిపల్ 28వ వార్డు కౌన్సిలర్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బొగ్గుల సంతోష్ విజయం సాధించారు. ఫలితాలు వెలువడిన వెంటనే బీజేపీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. నాయకులు, మద్దతుదారులు సంతోష్ను అభినందించారు. ప్రజల నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని సంతోష్ తెలిపారు.



▶▶జహీరాబాద్ 23వ వార్డ్ బీజేపీ అభ్యర్థి భావన గౌడ్ విజయం



జహీరాబాద్ మున్సిపల్ 23వ వార్డు కౌన్సిలర్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భావన గౌడ్ విజయం సాధించారు. ఫలితాలు వెలువడగానే బీజేపీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. నాయకులు, మద్దతుదారులు అభ్యర్థిని అభినందించారు. ప్రజల నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని భావన గౌడ్ తెలిపారు. ఈ విజయం స్థానిక రాజకీయాల్లో బీజేపీకి మరింత బలాన్ని చేకూర్చింది.

# జహీరాబాద్ నియోజకవర్గం 37వ వార్డులో భారీ విజయం సాధించిన పెద్దబ్బాయి మైపాల్

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గంలోని 37వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో పెద్దబ్బాయి మైపాల్ భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. ప్రజల నమ్మకం, అభిమానం, మద్దతుతో ప్రత్యర్థులను వెనక్కి నెట్టిన మైపాల్ విజయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మొదటి నుంచే ప్రజలకు అందుబాటులో ఉండుతూ, సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే ప్రయత్నం చేసిన నాయకుడిగా పెద్దబ్బాయి మైపాల్ గుర్తింపు పొందారు. ఎన్నికల ప్రచారంలో డోర్ టు డోర్ తిరుగుతూ ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న మైపాల్, వార్డు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తన ప్రణాళికలను ప్రజలకు వివరించారు. అదే విధంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సంక్షేమం, వృద్ధుల సమస్యల పరిష్కారంపై కృషి చేస్తానని చెప్పారు. భారీ మెజార్టీతో విజయం సాధించిన అనంతరం పెద్దబ్బాయి మైపాల్ మాట్లాడుతూ, ఈ గెలుపు తన



వ్యక్తిగత విజయం కాదని, 37వ వార్డు ప్రజల గెలుపు అని అన్నారు. తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఓటరుకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పని చేస్తానని హామీ ఇచ్చారు. మైపాల్ విజయం సందర్భంగా వార్డులో సంబరాలు అంబరాన్ని అంటాయి. కార్యకర్తలు, అభిమానులు భారీగా చేరి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచుతూ సంబరాలు నిర్వహించారు. పెద్దబ్బాయి మైపాల్ విజయం జహీరాబాద్ రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# శాయంపేటలో కాంగ్రెస్ సంబరాలు



▶▶కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

**శాయంపేట, నేటిధాత్రి:** మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు చైతన్యవంతమైన నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు రంగులు చల్లుకొని, బాణ సంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సంద ర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడు తూ నిజాయితీతో కూడిన ప్రజాపాలన ముందు ప్రతిపక్ష పార్టీల కుట్రలు తేటతెల్లమ య్యాయి అన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను మరియు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయ ణ రావు పాలన మెచ్చిన భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపా రు. బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా అహంకారం తగ్గించుకుని, మంచి సలహా లు ఇస్తూ అభివృద్ధికి కలిసి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ నాయ కులు మారేపల్లి రవీందర్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి చిందం రవి నిమ్మల రమేష్ పోతు కృష్ణ మూర్తి మస్కా కుమారస్వామి తిరుపతి ఎడ్ల సుధాకర్ రఫీ రాజకుమార్ శంకరాచారి వీరన్న మార్కండేయ వరద రాజు కట్టయ్య పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే తూడి శివసేన



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వనపర్తి పట్టణ ప్రజలు 20 మంది కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లుగా గెలిపించినందుకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేనారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు వనపర్తి లో అవినీతి అక్రమాలు చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి వనపర్తి ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లోప్రజలు బుద్ధి చెప్పారని ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు వనపర్తి లో 20 మందికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బీఫామ్ ఇచ్చామని మరో ఇద్దరికి టైం అయిపోవడం వల్ల ఇవ్వలేకపోయామని వారు కూడా కాంగ్రెస్ పార్టీ వారేనని మెగా రెడ్డి అన్నారు . వనపర్తి లో వివిధ వార్డులలో సిసి రోడ్ల నిర్మాణం మురికి కాలువల నిర్మాణం ఇంకా అభివృద్ధి చేసేది చాలా ఉన్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి ఎంపీ మల్లు రవి సహకారంతో నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు మున్సిపల్ చైర్మన్ నియామకం మంత్రి వాకిటి శ్రీహరి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి సలహాలు స్వీకరించి నియామకం చేపడతామని ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో చెప్పారు ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలు తైలం శంకర్ ప్రసాద్ కిచ్చారెడ్డి అప్పలపల్లి ఉపసర్పంచ్ ఆనంద్ రావు మెట్టుపల్లి నూతన సర్పంచ్ పీతాంబర్ నాయక్ నందిమల్ల యాదయ్య శంకర్ నాయక్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు


# నర్సంపేట పురపోరులో హస్తం హవా..

▸▸బోల్తాపడ్డా కారు...బోణీ కొట్టిన కమలం.సిపిఎం... ▸▸నర్సంపేట మున్సిపల్ పీఠం కాంగ్రెస్ పార్టీ కైవసం. ▸▸మున్సిపాలిటీ ఎన్నికల విజయం ఎమ్మెల్యే మాధవ రెడ్డిదే.. ▸▸21 సీట్ల భారీ మెజారిటీతో కాంగ్రెస్ ఘన విజయం.. ▸▸6 సీట్లతో సరిపెట్టుకున్న బిఆర్ఎస్ పార్టీ.. ▸▸భాజపా,సీపీఎం,ఇండిపెండెంట్ ఒక్కో సీటు గెలుపు.

▸▸మున్సిపల్ చైర్మన్ గా పెండెం శ్రీలక్ష్మి రామానంద్







**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పురపాలక పోరులో హస్తం హవా కొనసాగింది.ఓట్ల లెక్కింపు మొదలైన నుండి మూడు రౌండ్లు పూర్తయ్యే వరకు కాంగ్రెస్ కు బ్రేకులు లేకుండా దూసుకుపోయింది.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ దూకుడుగా కారు పార్టీ బోల్తాపడినట్లు అయ్యింది.స్వతంత్ర అభ్యర్థి ఒక్క సీటు గెలువగా సిపిఎం,భాజపాలు ఒక్కో సీటును కైవసం చేసుకొని నర్సంపేటలో బోణీకొట్టింది. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు గాను ఈ నెల 11 ఎనికలు నిర్వహించగా 13 గురువారం నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎన్నికల అధికారులు ఓట్ల లెక్కింపు చేపట్టారు.ఐతే ఈ ఓట్ల లెక్కింపు 30 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల సీట్లకు గాను మూడు రౌండ్లలో 1,4,7,10,14,16,19,22,23,25,28 మొత్తం 10 వార్డులకు ఒక్క రౌండ్ చొప్పున కౌంటింగ్ ప్రారంభం చేశారు.ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తి చేశారు.ఓట్ల లెక్కింపు మొదటి రౌండ్ లో రెండు రౌండ్లలో లెక్కింపు చేపట్టగా మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ లీడ్ లో వచ్చారు.కాగా లెక్కింపు పూర్తి పూర్తి అయ్యే సరికి కాంగ్రెస్ పార్టీ నుండి 7 అభ్యర్థులు గెలుపొందగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పెండెం శ్రీలక్ష్మి రామానంద్ 386 ఓట్ల మెజార్టీ గెలుపొందారు.అలాగే బిఆర్ఎస్ నవీన్ నాయక్,సిపిఎం నుండి హన్మకొండ శ్రీధర్,బీజేపీ నుండి జూలూరి రోజా రాణి (కుమారుడు మనీష్ గౌడ్) గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు డిక్లేర్ చేశారు.ఐతే ఎన్నికల లెక్కింపు కొంచెం ఆలస్యంగా మొదలైనప్పటికీ రెండో రౌండ్లో 2,5,8,11,14,17,20,23,26,29 వార్డులకు ఓట్ల లెక్కింపు చేపట్టగా కాంగ్రెస్ పార్టీ మరో 7 స్థానాల్లో పాగా వేసుకున్నది.అలాగే బిఆర్ఎస్ పార్టీ రెండు స్థానాలలో, స్వతంత్ర అభ్యర్థి ఒక్క స్థానంలో గెలుపొందారు.20 స్థానాలలో ఓట్ల లెక్కింపు జరుగగా కాంగ్రెస్ పార్టీ 14 స్థానాల్లో హవా కొనసాగించింది.గులాబీ పార్టీ 3 స్థానాలకే సరిపుచ్చుకున్నది. చివరి రౌండ్ మూడో రౌండ్ లో 3,6,9,12,15,18,21,24,27,30 వార్డులకు గాను ఓట్ల లెక్కింపు చేపట్టగా అధికార పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పీఠం కైవసం గెలుపు సంబరాలు జారుకుంటుండగా ప్రధాన ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ అభ్యర్థులు,నాయకుల్లో ఉత్కంఠ నెలకొన్నది.చివరి రౌండ్ లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు లీడ్ లో కొనసాగుతూ మరో 7 స్థానాలను కైవసం చేసుకొని నర్సంపేట పట్టణాన్ని హస్తగతం చేసుకున్నారు.ఐతే చివరి రౌండ్లో మరో 3 కౌన్సిలర్ స్థానాలకు గులుచుకున్న భారత్ రాష్ట్ర సమితి పార్టీ కారు స్పీడ్ తగ్గి మొత్తం 6 సీట్లతో సరిపెట్టుకున్నారు.ఓట్ల లెక్కింపు మొదటి నుండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల హవా కొనసాగుతూ వచ్చింది.నర్సంపేట మున్సిపల్ ఎన్నికలు ఛాలెంజ్ గా తీసుకున్న అధికార పార్టీ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారివారి అభ్యర్థుల గెలుపుకోసం ప్రచారాలు సైతం తీవ్ర స్థాయిలో చేపట్టారు.ఐతే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పట్టణంలో రోడ్ షో చేపట్టగా ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ వచ్చినప్పటికీ పట్టణ ప్రజలు మాత్రం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పట్టణ అభివృద్ధి,సీసీ రోడ్ల నిర్మాణాలు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాలు,ఇందిరమ్మ ఇళ్లు మంజూరి పట్ల కాంగ్రెస్ పార్టీకే పట్టంకట్టినట్లు ప్రజలు తెలుపుతున్నారు.



**మున్సిపల్ చైర్మన్ గా పెండెం శ్రీలక్ష్మి రామానంద్...** మున్సిపల్ ఎన్నికల ప్రచారం సమయంలోనే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి 26 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెండెం శ్రీలక్ష్మి రామానంద్ ను నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పీఠం డిక్లేర్ చేశారు.30 కౌన్సిలర్ సీట్లకు గాను 21 సీట్లను కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజారిటీతో మున్సిపాలిటీ పీఠాన్ని దక్కించుకున్నది.ఈ నేపథ్యంలో పెండెం శ్రీలక్ష్మి రామానంద్ ను చైర్మన్ అభ్యర్థిగా ఇప్పటికే ప్రకటించగా అధికారకంగా ప్రకటన రావాల్సి ఉన్నది.

**మున్సిపాలిటీ పీఠం కైవసంతో పార్టీ శ్రేణుల సంబరాలు.** నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలు గెలుపే లక్ష్యంగా ఛాలెంజ్ గా తీసుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఇటీవల పట్టణంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు చూపిస్తూ 21 కౌన్సిలర్లను గెలిపించుకున్నారని ఈ గెలుపు ఎమ్మెల్యే మాధవరెడ్డిదే అని నర్సంపేట మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వరంగంటి ప్రవీణ్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హోటల్ ఎక్కింపు కేంద్రం నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అంగడి సెంటర్, అంబేద్కర్ సెంటర్, ప్రధాన రహదారుల గుండా బాణాసంచా పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు.

**30 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్ల వివరాలు..**

01.వార్డు.. కొత్తకొండ మేఘన (కాంగ్రెస్),02 వార్డు.. కొంపల్లి వీణ (కాంగ్రెస్),03 వార్డు.. ముత్తినేని వెంకన్న (కాంగ్రెస్), 04 వార్డు.. బీరం భరత్ రెడ్డి (కాంగ్రెస్),05 వార్డు.. పొన్నాల మనిషా (కాంగ్రెస్),06 వార్డు.. పొన్నాల నరసింహారెడ్డి (కాంగ్రెస్), 07వార్డు... గంధం నరేందర్ (కాంగ్రెస్),08వార్డు.. దొంగల రజిత (ఇండిపెండెంట్),09 వార్డు.. రాయిడి కీర్తి రెడ్డి (బీఆర్ఎస్), 10 వార్డు.. హనుమకొండ శ్రీధర్ (సిపిఎం), 11 వార్డు.. చీకటి స్వరూప (కాంగ్రెస్),12 వార్డు.. ఇస్రావత్ రామ గోపి (కాంగ్రెస్), 13 వార్డు.. భూక్య మత్రు రాథోడ్ (కాంగ్రెస్),14 వార్డు.. బూస శిరీష (బిఆర్ఎస్),15 వార్డు.. ఏపూరి శ్రీనివాస్ రెడ్డి (కాంగ్రెస్), 16 వార్డు... బానోతు నవీన్ నాయక్ (బిఆర్ఎస్),17 వార్డు.. అయూబ్ ఖాన్ (కాంగ్రెస్),18 వార్డు.. దొమ్మాటి రమ్య (బీఆర్ఎస్), 19 వార్డు.. ఎలకంటి విజయ్ కుమార్ (కాంగ్రెస్), 20 వార్డు.. శ్రీ రామోజీ రోజా రాణి (కాంగ్రెస్),21 వార్డు.. శివరాత్రి స్వామి(బిఆర్ఎస్), 22 వార్డు.. బాణాల ప్రసన్న (కాంగ్రెస్),23 వార్డు.. వెల్పుల శ్రీలత (కాంగ్రెస్),24 వార్డు.. బత్తిని రాజేందర్ (కాంగ్రెస్), 25 వార్డు.. పెండెం శ్రీలక్ష్మి రామానంద్ (కాంగ్రెస్),26 వార్డు.. మండల శ్రీదేవి (బిఆర్ఎస్),27 వార్డు..ములకల వినోద (కాంగ్రెస్), 28. వార్డు.. జూలూరి రోజా రాణి (కుమారుడు మనీష్ గౌడ్ బిజెపి),29.వార్డు.. వేముల సంధ్య గౌడ్ (కాంగ్రెస్), 30 వార్డు.. మాదసి రవి(కాంగ్రెస్).

## పటాన్‌చెరులో చక్రం తిప్పిన గూడెం

**ఐదు మున్సిపాలిటీల్లో బీఆరఎస్ గెలుపు**

**సంగారెడ్డి, నేటిధాత్రి:** పఠాన్‌చెరు నియోజకవర్గంలోని మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. బీఆరఎస్ పార్టీ జోరు కొనసాగుతోంది. ఈ నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల్లో ఏ ఒక్క చోట కూడా కాంగ్రెస్‌కు మెజార్టీ వార్డులు దక్కలేదు. గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీలు బీఆరఎస్ కైవసం అయ్యాయి. గుమ్మడిదలలో బీఆరఎస్ భారీ మెజార్టీతో గెలుపొందగా, గడ్డపోతారంలో కూడా స్పష్టమైన ఆధిక్యంతో పార్టీ విజయం సాధించింది. మిగిలిన మూడు మున్సిపాలిటీలైన ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారంలోనూ బీఆరఎస్‌కు అత్యధిక వార్డులు దక్కాయి. మున్సిపల్ ఎన్నికల్లో పఠాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సోదరుడు మధుసూదన్ రెడ్డి చక్రం తిప్పారు. మున్సిపల్ ఎన్నికల ముందు బీఆరఎస్‌లో చేరిన మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్యే అనుచరులు కీలక పాత్ర పోషించారు. పార్టీలో చేరకుండానే ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి బీఆరఎస్ గెలుపునకు విస్తృ?తతంగా కృషి చేశారు. ఆయన మద్దతుతోనే బీఆరఎస్ ఈ ఐదు మున్సిపాలిటీల్లో ఆధిపత్యం సాధించినట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.

## సుల్తానాబాద్‌లో ఎగిరిన కాంగ్రెస్ జెండా

**15 స్థానాల్లో 12 గెలుచుకున్న హస్తం పార్టీ**

**పెద్దపల్లి, నేటిధాత్రి:** సుల్తానాబాద్ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. అత్యధిక స్థానాల్లో హస్తం పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డులకు గానూ 12 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. బీఆరఎస్, బీజేపీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు ఒక్కో స్థానాన్ని దక్కించుకున్నాయి. సుల్తానాబాద్ మున్సిపాటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. 1వ వార్డు: కాంగ్రెస్ – ఈర్ల స్వరూప,2వ వార్డు : కాంగ్రెస్ – గాజుల రాజమల్లు,3వ వార్డు: బీజేపీ – కందునూరి సమత,4వ వార్డు: కాంగ్రెస్ – బిరుదు కృష్ణ,5వ వార్డు: కాంగ్రెస్ – గరిగే శోభారాణి,6వ వార్డు: కాంగ్రెస్ – బాకం సాయికిరణ్,7వ వార్డు: కాంగ్రెస్ – వర ప్రదీప్,8వ వార్డు: కాంగ్రెస్ – చింతల రాజు,9వ వార్డు: కాంగ్రెస్ – టికే ప్రభాకర్,10వ వార్డు: కాంగ్రెస్ – అంతటి పుష్పలత 11వ వార్డు: బీఆరఎస్ – కల్వల శంకరమ్మ,12వ వార్డు: ఏఐఎఫ్‌బీపీ – అవిరిశెట్టి శ్రావణి,13వ వార్డు: కాంగ్రెస్ – సిద్ధ తిరుపతి,14వ వార్డు: కాంగ్రెస్ – వేగోళం పద్మ,15వ వార్డు: కాంగ్రెస్ – గాదాసు మంజుల గెలుపొందారు.

## చండూరులో హస్తం హవా

**10 వార్డుల్లో 6 గెల్చుకున్న కాంగ్రెస్**

**నల్లగొండ, నేటిధాత్రి:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధిక స్థానాల్లో అధికార పార్టీ హవా కొనసాగింది. చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో చండూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మొత్తం 10 వార్డుల్లో కాంగ్రెస్ 6, బీఆరఎస్ 3, సీపీఐ ఒక స్థానాన్ని దక్కించుకున్నాయి. 1వ వార్డు: బీఆరఎస్ – తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్,2వ వార్డు: కాంగ్రెస్ – బుషిపాక వాసు,3వ వార్డు: బీఆరఎస్ – సామ సుజాత యాదవ రెడ్డి,4వ వార్డు: సీపీఐ – జెల్లా ధనమ్మ,5వ వార్డు: బీఆరఎస్ – కొండ్రెడ్డి మధు ,6వ వార్డు: కాంగ్రెస్ – కోడి శ్రీనివాసులు,7వ వార్డు: కాంగ్రెస్ – కోడి సుష్మ వెంకన్న, 8వ వార్డు: కాంగ్రెస్ – భూతరాజు దశరథ, 9వ వార్డు: కాంగ్రెస్ – కలిమికొండ జనార్ధన్, 10వ వార్డు: కాంగ్రెస్ – కటకం రమేశ్ గెలుపొందారు.

## మున్సిపల్ ఎన్నికలు ప్రజలు కాంగ్రెస్‌కు బ్రహ్మారథం పట్టారు: మంత్రి జూపల్లి



**హైదరాబాద్, నేటిధాత్రి:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుచుకుంది. హస్తం పార్టీ విజయంపై తెలంగాణ ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక వ్యాఖ్యలు చేశారు. గాంధీభవన్ వేదికగా మంత్రి జూపల్లి శుక్రవారం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌పై నమ్మకంతో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్‌దేనని మరోసారి రుజువైందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ పనితీరుకు ఈ ఫలితాలే నిదర్శనమని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పుకొచ్చారు. తమ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమష్టి విజయమన్నారు. ప్రతిపక్షాల విమర్శలను ప్రజలు పట్టించుకోవడం లేదని చెప్పుకొచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ ప్రజలు ఇదే తీర్పును ఇవ్వబోతున్నారని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యధిక మున్సిపల్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుందని తెలిపారు. కొల్లాపూర్ మున్సిపాలిటీలో 19 స్థానాలకు 16 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.

## ప్రభుత్వంపై విశ్వాసం నింపిన ఫలితాలు

**75 శాతం స్థానాల్లో విజయం ఆషామాషీ కాదు**


**ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తాం: పిసిసి చీఫ్ మహేష్ కుమార్**

**నిజామాబాద్, నేటిధాత్రి:** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించడం ద్వారా మరోమారు సత్తా చాటిందని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మెజారిటీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్ గెలుపొందిన క్రమంలో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. ఈ క్రమంలో శుక్రవారం నిజామాబాద్ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన విడియా సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాయని.. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో 75 శాతం స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుందని అన్నారు. మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలు మళ్ళీ ఈ ఎన్నికల్లోనూ గెలిపించారని..మంత్రులు, నేతలు, కార్యకర్తల కృషితో 75 శాతం మున్సిపల్ ఎన్నికల్లో గెలిచామని అన్నారు. ప్రతిపక్షం ఎన్ని విమర్శలు, వెటకారాలు మాట్లాడిన ప్రజలు కాంగ్రెస్ ని ఆదరించారని అన్నారు. బిజెపి, బిఅరెస్, ఇంకా అన్నీ పార్టీలు కలిసి కనీసం 25 శాతం కూడా గెలవలేదని ఎద్దేవా చేశారు మహేష్ కుమార్ గౌడ్. నిజమాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి బిజెపి, ఎంఐఎం పార్టీలు లబ్దిపొందాయని అన్నారు.సీఎం రేవంత్, మంత్రులు కలిసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలిస్తున్నామని అన్నారు. సన్నబియ్యం, ఉచిత బస్సు, కరెంట్ ప్రజలకు అందుతున్నాయని..వచ్చే జీహెచఎంసి ఎన్నికల్లోనూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో జరిగే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా గెలుస్తాంమని అన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి రెండో సారి అధికారంలోకి వస్తామని..నిజామాబాద్ కార్పొరేషన్ లో 28 సీట్లు గెలుస్తామని ఆశించాం.. కానీ అలా జరగలేదని అన్నారు. ఎన్నికల్లో ఎంఐఎంకి దూరంగా ఉన్నామని.. అభివృద్ధి కోసం ఏదయినా కఠిన నిర్ణయం తీసుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు .

## యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను 8 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మొదటిసారిగా బిజెపి పార్టీ ఖాతా తెరవడం తో పాటు రెండు వార్డులు కైవసం చేసుకున్నారు. సిపిఐ పార్టీ ఒకటి. టిఆర్ఎస్ పార్టీ ఒక్క సీటుతో సరిపుచ్చుకుంది.



**విజేతల వివరాలు.....**

1వ వార్డు బీజేపీ గెలుపు (బోడ రాధ). 2 వార్డు కాంగ్రెస్ గెలుపు (బూడిద మధు). 3వ వార్డు కాంగ్రెస్ గెలుపు (బరిగే రమ్య రాంచందర్). 4 వ వార్డు కాంగ్రెస్ గెలుపు ( కాటబత్తిని స్వప్న ఆంజనేయులు ). 5వ వార్డు కాంగ్రెస్ గెలుపు (బిట్టు సరోజ హరీష్). 6వ వార్డు బీజేపీ గెలుపు (కర్రె మాధవి ప్రవీణ్).



7వ వార్డు కాంగ్రెస్ గెలుపు(పెలిమెల్లి లావణ్య శ్రీదర్ ). 8వ వార్డు బీఆర్ఎస్ గెలుపు (పెరబోయిన సత్యనారాయణ). 9వ వార్డు కాంగ్రెస్ గెలుపు (సాదునేని ధనలక్ష్మి మధుకర్).10వ వార్డు కాంగ్రెస్ ఏకగ్రీవం (గుండ్లపల్లి వాణీభరత్).11వ వార్డు కాంగ్రెస్ గెలుపు (ముక్కెర్ల మల్లేష్ యాదవ్). 12వ వార్డు సీపీఐ గెలుపు (బబ్బూరి శ్రీదర్ ).

## నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ ఎనిమిదో వార్డులో భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి బాదం రమేష్

**నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో మొత్తం 24 వార్డుల మెజార్టీ ఫలితాలు**

నాగర్‌కర్నూల్, నేటిధాత్రి:

ఒకటో వార్డు 473 అర్జునయ్య బి ఆర్ ఎస్. రెండో వార్డ్ బి ఆర్ ఎస్ అభ్యర్థి పాండు 82 ఓట్లు....మూడో వార్డు 48 కవిత బిఆర్ఎస్...నాలుగో వార్డ్ 419 శ్రీ వసంత కాంగ్రెస్..ఐదో వార్డ్ 133 నర్సింహారెడ్డి కాంగ్రెస్.. ఆరో వార్డు 80 శ్రీనివాసులు కాంగ్రెస్... ఏడో వార్డు 134 అలివేలమ్మ కాంగ్రెస్...ఎనిమిదో వార్డు 307 బాదం రమేష్ కాంగ్రెస్.. 9వ వార్డు 315 అలివేల కాంగ్రెస్.. పదో వార్డు 50 జయప్రకాష్ బిఆర్ఎస్... 11వ వార్డు 148 అసిఫా బేగం కాంగ్రెస్... 12వ వార్డు 3 జయలక్ష్మి బిఆర్ఎస్..13వ వార్డు 138 కొత్త గంగాధర్ బి ఆర్ ఎస్...



14 వ వార్డు 32 2 నజీమా కాంగ్రెస్.. 15 అవార్డు 307 గౌసియా బేగం కాంగ్రెస్.. 16 వార్డు 12 కూచిపూడి సింధు కాంగ్రెస్... 17వ వార్డు 84 రాజేశ్వరి కాంగ్రెస్.. 18 వ వార్డు 195 చంద్రకళ కాంగ్రెస్...19 వార్డు 157 కే సునీత కాంగ్రెస్... 20వ వార్డు 20 పద్మమ్మ కాంగ్రెస్..21 వ వార్డు 48 పి శంకర్ కాంగ్రెస్.. 22 వార్డు 240 మాధవి 23 వ వార్డు 290 కాంగ్రెస్ 24 కాంగ్రెస్

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం.. ముఖ్యమంత్రిని అభినందించిన ప్రియాంక

**ఢిల్లీ, నేటిధాత్రి:** దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటిస్తున్నారు. హస్తినలో సీఎం పర్యటన షెడ్యూల్ బిజీ బిజీగా సాగుతోంది. రెండు రోజుల పర్యటనలో భాగంగా పలువురు నేతలతో రేవంత్ సమావేశమవుతున్నారు. ఇవాళ(శుక్రవారం) ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘన విజయంపై చర్చ జరిగింది. మున్సిపల్ ఎన్నికల విజయంపై హర్షం తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ సాధించిన విజయంపై ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతాల్లో పార్టీకి వచ్చిన మద్దతు ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ విజయంతో పార్టీ కేడర్‌లో నూతన ఉత్సాహం నెలకొన్నదని, భవిష్యత్తు ఎన్నికల కోసం ఇది బలమైన పునాది అని ఆమె అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రియాంక గాంధీ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలోపేతం చేయడంలో ఆయన నాయకత్వం కీలక పాత్ర పోషించిందని ప్రశంసించారు. పార్టీ శ్రేణులతో సమన్వయం, ఎన్నికల వ్యూహరచన, స్థానిక స్థాయిలో బలమైన ప్రచారం ఇవి విజయానికి దోహదపడ్డాయని ఆమె అభిప్రాయపడ్డారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ ఈ సందర్భంగా సీఎం రేవంత్ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రియాంక గాంధీకి వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం వల్లే పట్టణ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ కావడం, పారదర్శక పాలన అందించడం వల్ల ప్రజలు కాంగ్రెస్ పాలనపై సంతృప్తిగా ఉన్నారని ఆయన వివరించారు. కాంగ్రెస్ బలోపేతంపై దృష్టి ఈ భేటీలో తెలంగాణలో హస్తం పార్టీ బలోపేతం కావడంపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పార్టీ శక్తిని మరింత పెంచే దిశగా కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించినట్లు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ విజయవంతమైన పాలన కొనసాగించేందుకు కేంద్ర నాయకత్వం సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆమె హామీ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సమావేశం తెలంగాణ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. మున్సిపల్ ఎన్నికల విజయంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో తన ఆధిపత్యాన్ని మరింత బలపరిచినట్లు సంకేతాలు అందుతున్నాయి. మొత్తంగా, ఢిల్లీలో జరిగిన ఈ భేటీ కాంగ్రెస్‌కు కొత్త ఉత్సాహాన్ని నింపినట్లుగా కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నాయి.

# మేడ్చల్ లో బీఆర్ఎస్ దే హవా



**మేడ్చల్,నేటి ధాత్రి:** మేడ్చల్ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన మూడు మున్సిపాలిటీల్లో కారు హవా కొనసాగింది. నగర శివారులో ప్రజలు బీఆర్ఎస్ కే పట్టం కట్టారు. రెండు మున్సిపాలిటీలను బీఆర్ఎస్ఏకపక్షంగా గెలుచుకోగా ఒక మున్సిపాలిటీలో మాత్రం హంగు ఏర్పాటు కానుంది. సాధారణంగా అధికార పార్టీ ఎక్కువ స్థానాలను గెలుచుకుంటుంది. కానీ మేడ్చల్లో మాత్రం ఓటర్ల గులాబీవైపు మొగ్గు చూపారు. బుధవారం మేడ్చల్ నియోజకవర్గంలోని ఎల్లంపేట, ఆలియాబాద్, మూడుచింతపల్లి మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నకారణంగా ఆ పార్టీ నేతలు మూడు మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటామన్న ధీమా వ్యక్తం చేశారు. పలుచోట్ల తమ అధికార ప్రాబల్యాన్ని ప్రదర్శించి, ఓట్లు దండుకోవాలని భావించారు. కానీఓటర్లు మాత్రం తమ పాలనలో ప్రజలు సంక్షేమానికి పెద్దపీట వేసిన బీఆర్ఎస్సే గెలిపించారు. గ్రామీణ వాతావరణం ఉన్న మూడుచింతపల్లి మున్సిపాలిటీలో అత్యధిక స్థానాలను బీఆర్ఎస్కైవసం చేసుకుంది. ఆ మున్సిపాలిటీలో 24 స్థానాలు ఉండగా ఏకంగా 14 స్థానాలను కైవసం చేసుకుంది. ఆ తర్వాత కాంగ్రెస్ 09 స్థానాల్లో గెలవగా బీజేపీ ఒక స్థానికే పరిమితం అయింది.ఎల్లంపేట మున్సిపాలిటీల 24 వార్డులకు గాను 12 వార్డులను బీజేపీ చేజిక్కించుకోగా కాంగ్రెస్ 8 స్థానాలను దక్కించుకుంది. బీజేపీ 4 స్థానాలు గెలుచుకోగలిగింది. ఆలియాబాద్3 మున్సిపాలిటీలో మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య హోరాహోరీగా పోరు జరిగింది. 20 వార్డులకు గాను బీఆర్ఎస్ 7 స్థానాల్లో గెలుపొందగా కాంగ్రెస్ 8 స్థానాలు, బీజేపీ 3 స్థానాలుగెలుచుకున్నాయి. బీఎస్పీ ఒక స్థానాన్ని, స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

# 10వ వార్డులో నిజాముద్దీన్ భారీ మెజార్టీతో గెల్పొందారు



**జహీరాబాద్,నేటిధాత్రి:** జహీరాబాద్ మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నిజమోద్దీన్ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థిపై 365 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఫలితాలు వెలువడగానే కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. నాయకులు, మద్దతుదారులు అభ్యర్థిని అభినందించారు. ప్రజల నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ వార్డు లో దాదాపు 8 సంవత్సరాల నుండి ప్రజల మధ్య ఉంటూ ఎల్లప్పుడూ ప్రజల కోసం శ్రమిస్తూ కృషి చేసినందుకు లాక్ డౌన్ సమయంలో సొంత ఫ్లాట్లు అమ్ముకొని వార్డు ప్రజల కోసం నీళ్లు తాపాడు కాబట్టి ప్రజలు నిజాముద్దీన్ కు భారీ మెజార్టీతో గెలిపించారు ప్రజలు లోకల్ నాయకుడు కావాలని ప్రజలు నిజాముద్దీన్ కు కౌన్సిలర్ గా ఎన్నుకున్నారు

# క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లో కాంగ్రెస్ కు ప్రజలు గుణపాఠం చెప్పారు

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్




**రామకృష్ణాపూర్ ,నేటిధాత్రి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికలలో మున్సిపాలిటీ ప్రజలు స్పష్టమైన తీర్పును ఇచ్చి కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని సుమన్ అన్నారు.సిపిఐ, బిఆర్ఎస్ పార్టీలకు పూర్తి మద్దతు ఇచ్చి తమ అభ్యర్థులను గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని బాల్క సుమన్ అన్నారు. ఈ గెలుపు కాంగ్రెస్ పార్టీకి స్థానిక మంత్రికి చెంపపెట్టు లాంటిదని అన్నారు.

# పాలకమండళ్లు పటిష్టంగా ఉంటే అపచారాలు జరగవు

## రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించాలి

## గత ప్రభుత్వంలో జరిగిన అపచారాలు పునరావృతం కారాదు

## శ్రీకాళహస్తి గిరి ప్రదక్షిణను వర్చువల్‌గా ప్రారంభించిన పవన్

**అమరావతి,నేటిధాత్రి:** దేవాలయాల పరిరక్షణపై కీలక వ్యాఖ్యలు చేశారు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. పాలక మండళ్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తే దేవాలయాల్లో అపచారాలు జరగవని, రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పాలక మండళ్లపై ఉందని పవన్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలోనే ఎన్నో అపచారాలు జరిగాయన్నారు. నాటి పాలక మండలి బాధ్యతగా వ్యవహరిస్తే తప్పులు జరిగేవి కాదని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఆలయ పాలక మండళ్లు గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు, అపచారాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా నిర్మించిన శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ రోడ్డును వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి పవన్ కల్యాణ్ వర్చువల్ గా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ఆలయాలు నాగరికతకు చిహ్నాలు అన్నారు. మన కళలు, మన వారసత్వం, మన సంస్కృతి, ధర్మ పరిరక్షణ ఆలయాలతో ముడిపడి ఉన్నాయి. అరుణాచలంలో గిరిప్రదక్షణ చేస్తారు అని తెలుసు.. నాకు గిరిప్రదక్షణ చేయాలని చాలా కోరిక ఉంది. దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు, భక్తుల కోరిక మేరకు త్వరలో శ్రీకాళహస్తి క్షేత్రాన్ని సందర్శించి కచ్చితంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటానన్నారు.. శివరాత్రికి రెండు రోజుల ముందు ఈ శ్రీకాళహస్తి గిరి ప్రదక్షణ మార్గాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు పవన్.. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణ అంశాన్ని చాలా నిర్లక్ష్యం చేసిందన్నారు.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దేవాదాయ మంత్రిగా రామనారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకరించాక ఆలయాల పరిరక్షణను ఎంతో బాధ్యతగా ముందుకు తీసుకువెళున్నాం అన్నారు. నిరాదరణకు గురైన ఎన్నో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని.. భక్తులు కోరుకుంటే ఏజెన్సీలో కూడా ఆలయాలు నిర్మించాలన్న ఆయన గొప్ప సంకల్పానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు పవన్ కల్యాణ్..శివరాత్రి తర్వాత గిరిప్రదక్షణ మార్గంలో మొక్కలు నాటుతామని.. శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ మార్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రూ. 10 కోట్లు వెచ్చించి సిమెంటు రోడ్డు నిర్మించామన్నారు. 22 కిలోమీటర్ల గిరి ప్రదక్షణ మార్గాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం అన్నారు.. అటవీ శాఖ ఆధ్వర్యంలో గిరిప్రదక్షణ మార్గానికి ఇరు వైపులా మొక్కలు నాటే కార్యక్రమానికి శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం శ్రీకారం చుట్టబోతున్నాం అన్నారు.. శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ ద్వారా ప్రతి భక్తుడికి కైలాసగిరి ప్రదక్షణ చేసిన పుణ్యఫలం దక్కాలని ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన్నారు.సంక్షేమ ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదని ఆధ్యాత్మిక ఆంధప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని.. ఇందుకోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. 15,016 ఆలయాలకు పాలకమండళ్లను వేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే సుమారు వెయ్యి ఆలయాలకు పాలమండళ్లను నియమించామని చెప్పుకొచ్చారు. మిగిలిన వాటిపైనా దృష్టి సారిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు.

# ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వివాదం

## సెల్ఫీ వీడియో ద్వారా హర్షవీణ వాదనలు

**అమరావతి, నేటిధాత్రి:** జనసేన నేత, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కు సంబంధించిన వివాదంపై బాధితురాలు హర్షవీణ మరోసారి వీడియోను విడుదల చేశారు. హర్షవీణ ఒక సెల్ఫీ వీడియో ద్వారా తన వాదనలను వివరించారు. జనసేన కమిటీ ముందు హాజరుకావాలన్న ఎలాంటి సమాచారం తనకు ఇవ్వలేదని. కమిటీ సభ్యుడు శివశంకర్‌ను ఫోన్‌లో సంప్రదించారని, అలాగే తన వాదనలను, ఆధారాలను పెన్ డ్రైవ్‌లో పంపిన విషయాన్ని ఆ వీడియోలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 3న జనసేన నేత శివశంకర్ వాట్సాప్ మెసేజ్‌ను బయటపెట్టారు హర్షవీణ.. కమిటీ సభ్యులలో ఎవ్వరూ ఆమెను సంప్రదించలేదని వెల్లడించారు. కమిటీ పిలిస్తే హాజరుకావడానికి సిద్ధంగా ఉన్నందున 'కమిటీ ముందు హాజరుకావాలని ఎవరు చెప్పారో స్పష్టంగా వెల్లడించాలని ఆమె డిమాండ్ చేశారు.. అలాగే, పవన్ కల్యాణ్‌కు తన వాదనను అందించాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు హర్షవీణ.. చివరగా, తప్పు చేసినవారిని తగిన శిక్ష తీసుకోవాలని హర్షవీణ డిమాండ్ చేశారు.

# అడ్డంగా దోచుకున్న రాజకీయ ఉగ్రవాది అంబటి

## మండిపడ్డ టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ

**అమరావతి, నేటిధాత్రి:** మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుపై శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హీరో అల్లు అర్జున్ కూడా సిగ్గుపడేలా అంబటి సైగలు ఉన్నాయని వ్యాఖ్యలు చేశారు. ప్రజలను నిత్యం భయభ్రాంతులకు గురిచేసే ఓ క్రిమినల్ అంబటి రాంబాబు అంటూ ?గర్ అయ్యారు. అన్ని వర్గాల ప్రజలను అడ్డగోలుగా దోచుకుని.. ఇప్పుడు కులం కార్డు బయటకు తీశారని మండిపడ్డారు. అరాచక శక్తులకు కులం కార్డు తీసే అర్హత లేదన్నారు.బీసీలు, ఆర్యవైశ్యులను అడ్డగోలుగా దోచుకున్న రాజకీయ ఉగ్రవాది అంబటి రాంబాబు' అని అనురాధ విమర్శించారు. మెగాస్టార్ చిరంజీవి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను జగన్ తిట్టించినప్పుడు అంబటికి కాపు కులం గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. కాపులతో పాటు అన్ని వర్గాలను ఇబ్బంది పెట్టిందే కాకుండా తగ్గేదేలే అంటూ సైగలు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలపై మురికి వ్యాఖ్యలు చేసే రాంబాబుకు.. కుటుంబ సభ్యులు ఆనాడే గడ్డిపెట్టి ఉంటే, నేడు వారు రో-డడెక్కాల్సిన పని ఉండేది కాదని పంచుమర్తి అనురాధ హితవుపలికారు. కాపులు తాగుబోతులంటూ అంబటి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా అనురాధ విడియాకు వినిపించారు.

# సాగరమాల ద్వారా మత్స్యకారులను న్యాయం

## పోర్టుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం

## అసెంబ్లీలో మంత్రి అచ్చన్నాయుడు వెల్లడి

**అమరావతి, నేటిధాత్రి:** జువలదిన్నె, మచిలీపట్నం వంటి ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణాలు తుది దశలో ఉన్నాయని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వివరించారు. పనులు లేని సమయంలో రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచి పని కల్పించామన్నారు. విశాఖపట్నం హార్బర్ చాలా దారణంగా తయారైందని అన్నారు. విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో అధునాతన పనులు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. సాగరమాల కార్యక్రమం ద్వారా మత్స్యకారులను న్యాయం చేస్తామన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో మూడోరోజు ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గంలో మినీ జెట్టి నిర్మాణంపై పంచకర్ల రమేశ్ బాబు ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. కాకినాడ ఫిషింగ్ హార్బర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముత్యాలమ్మపాలెం జెట్టి నిర్మాణానికి సరైనదని ప్రభుత్వం రిపోర్టు కూడా ఇచ్చిందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అలాగే.. పెన్షన్లకు సంబంధించి అసెంబ్లీలో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పలు ప్రశ్నలు సంధించారు. 2024 తర్వాత పలువురికి వితంతు పెన్షన్లు రావడం లేదని ప్రశ్నించారు. ధర్మరాజు అడిగిన ప్రశ్నకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జవాబిచ్చారు. త్వరలోనే వితంతు పెన్షన్‌లు ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే ఈ పెన్షన్లకు సంబంధించి సీఎం చంద్రబాబుతో చర్చించామని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి శ్రీనివాస్ పేర్కొన్నారు

# బుచ్చయ్య తాతా అంటూ లోకేశ్ పలకరింపు

## సీనియర్ ఎమ్మెల్యేతో లోకేశ్ ఆప్యాయ సంభాషణ

**అమరావతి, నేటిధాత్రి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడోరోజు శుక్రవారం లాబీల్లో ఆసక్తికర సంఘటన కనిపించింది. ఈ సందర్భంగా తెలుగుదేశం రాజమహేంద్రవరం రూరల్ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆప్యాయంగా పలకరించారు. బుచ్చయ్య తాత అంటూ ఆప్యాయంగా పలకరించారు. లాబీల్లో బుచ్చయ్య ను ఆలింగనం చేసుకొని సరదాగా కబుర్లు చెప్పుకున్నారు. క్కనే ఉన్న విడియా ప్రతినిధులకు చూపించి ఆయన కళ్లజోడు గోల్డ్, వాచ్ గోల్డ్, రింగ్ గోల్డ్, ఫోన్ గోల్డ్, పెన్ గోల్డ్ అంటూ ఛలోక్తులు విసిరారు. మనిషి కూడా గోల్డ్ అంటూ కితాబిచ్చారు. కానీ ఆయన వేసుకున్న షర్ట్ మాత్రం పూర్తి సె?టలిష్ షర్ట్ అని చమత్కరించారు. ఈలోపు వెనుక నుంచి మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందిస్తూ.. ' రాజకీయాల్లో బుచ్చయ్య గారు ఓల్డ' అంటూ చమత్కరించారు. దీంతో లోకేశ్ పక్కనే ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ముఖాల్లో నవ్వులు విరబూశాయి. ఈ క్రమంలో లాబీల్లో కాసేపు సందడి వాతావరణం నెలకొంది.

# అక్రమ సంబంధం కేసులో లంచం మేసిన పోలీసులు

## ఎసిబి దాడిలో అడ్డంగా దొరికిపోయిన ఖాకీలు

**పార్వతీపురం, నేటిధాత్రి:** ంపచోడవరం నియోజకవర్గం గంగవరం పోలీస్ స్టేషన్‌లో అవినీతి బండారం బహిర్గతమైంది. అక్రమ సంబంధానికి సంబంధించిన కేసులో ముద్దాయి నుంచి లంచం డిమాండ్ చేసి.. నగదు స్వీకరిస్తూ గంగవరం ఎస్సై బి.వెంకటేష్, కానిస్టేబుల్ వీరబాబులు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఏసీబీ అధికారుల దాడులు పోలీసు వర్గాల్లో గుబులు పుట్టిస్తున్నాయి. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పోలవరం జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన రంపచోడవర డివిజన్లోని గంగవరం మండలం నెల్లిపూడి గ్రామానికి చెందిన అనార్కలి అనే యువతితో దాసరి శివకుమార్ అనే వ్యక్తి అక్రమ సంబంధం పెట్టుకున్నాడని అతని మొదటి భార్య గంగవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా ఎస్సై వెంకటేష్ ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సమయంలో కేసు విషయాన్ని సర్దుబాటు చేయాలంటే రూ.20 వేల రూపాయిలు లంచంగా ఇవ్వాలని ఎస్సై డిమాండ్ చేసినట్లు సమాచారం. డబ్బు ఇవ్వకపోతే కేసును కఠినంగా నమోదు చేస్తామని బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాక నగదు అందేంతవరకు శివకుమార్ సెల్‌ఫోన్‌ను తన వద్దనే ఉంచుకున్నట్లు బాధితుడు తెలిపారు.డబ్బు డిమాండ్‌పై విసిగిపోయిన శివకుమార్.. ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన ఏసీబీ.. డీఎస్పీ డాక్టర్ కిషోర్ కుమార్ నేతృత్వంలో ప్రత్యేక బృందం ట్రాప్ ఆపరేషన్‌కు రంగం సిద్ధం చేసింది. ఏసీబీ అధికారులు ముందుగా సాక్షుల సమక్షంలో నగదు నోట్లపై రసాయన పౌడర్ పూసి బాధితుడికి అందించారు. గంగవరం పోలీస్ స్టేషన్ పరిసరాల్లో ముందుగా ఎ-లాన్ చేసిన విధంగా శివకుమార్ కానిస్టేబుల్ వీరబాబుకు రూ.15,000 నగదు అందజేశాడు. నగదు స్వీకరించిన వెంటనే అక్కడే గస్తీ కాస్తున్న ఏసీబీ అధికారులు దాడి చేసి కానిస్టేబుల్ వీరబాబును అదుపులోకి తీసుకున్నారు. రసాయన పరీక్షల్లో ఈయన చేతులకు పౌడర్ ఆనవాళ్లు బయటపడినట్లు అధికారులు గుర్తించారు. విచారణలో ఎస్సై వెంకటేష్ సూచన మేరకు తాను డబ్బు తీసుకున్నట్లు కానిస్టేబుల్ వీరబాబు వెల్లడించినట్లు సమాచారం.అనంతరం ఎస్సై వెంకటేష్‌ను కూడా అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. డబ్బు డిమాండ్ చేసిన ఆధారాలపై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు.. ఇద్దరినీ అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే లంచం వ్యవహారంలో చిక్కుకోవడం స్థానికంగా చర్చనీయాంశ మైంది. అక్రమ సంబంధం కేసును సర్దుబాటు పేరుతో డబ్బులు డిమాండ్ చేయడం, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని ఒత్తిడి తేవడం వంటి ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.

# నిజామాబాద్ కార్పోరేషన్‌పై బిజెపి పట్టు

## ఏడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ 4 గెలుపు

**నిజమాబాద్, నేటిధాత్రి:** తెలంగాణ వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. అత్యధిక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ సత్తా చాటుతోంది. నిజామాబాద్ కార్పోరేషన్‌పై బిజెపి పట్టు సాధించింది.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనూ అధికార పార్టీ తన హవాను కొనసాగిస్తోంది. మొత్తం ఒక కార్పొరేషన్, 7 మున్సిపాలిటీలకు గానూ.. 4 మున్సిపాలిటీలను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. భీంగల్ మున్సిపాలిటీలో మొత్తం 12 సీట్లకు గాను కాంగ్రెస్ - 8,బీఆరఎస్ - 4 స్థానాలు గెలుచుకుంది. . బిచ్కుంద మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు ఉండగా కాంగ్రెస్ - 8, బీఆరఎస్ - 2 స్థానాలు దక్కించుకుంది. ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో 12 స్థానాలకు గాను కాంగ్రెస్ - 10, బీఆరఎస్ - 1, ఇండిపెండెంట్ - 1 స్థానంలో గెలుపొందారు. బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువ వార్డులను సొంతం చేసుకున్నారు. బిచ్కుంద మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మొత్తం 12 వార్డులకు గానూ 10 వార్డుల్లో హస్తం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. బీఆరఎస్ 2 వార్డులను మాత్రమే సొంతం చేసుకుంది.వార్డు 1: కాంగ్రెస్ - గోనె హన్మవ్వ,వార్డు 2: కాంగ్రెస్ - చిన్న మారుతి,వార్డు 3: కాంగ్రెస్ - కార్తీక ధర్పల్,వార్డు 4: బీఆరఎస్ - బొమ్మల అనితవార్డు 5: బీఆరఎస్ - శ్యామల,వార్డు 6: కాంగ్రెస్ - నౌషా నాయక్,వార్డు 7: కాంగ్రెస్ - ముజాహిద్,వార్డు 8: కాంగ్రెస్ - షేక్ గులాం సందానీ,వార్డు 9: కాంగ్రెస్ - ధర్పల్ గంగాధర్,వార్డు 10: కాంగ్రెస్ - మఠం మానస,వార్డు 11: కాంగ్రెస్ - భాగ్యలక్ష్మి,వార్డు 12: కాంగ్రెస్ - సీమ షెట్కర్ గెలుపొందారు.

# మేడ్చల్ లో బీఆర్ఎస్ దే హవా



**మేడ్చల్ ,నేటిధాత్రి:** మేడ్చల్ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన మూడు మున్సిపాలిటీల్లో కారు హవా కొనసాగింది. నగర శివారులో ప్రజలు బీఆర్ఎస్ కే పట్టం కట్టారు. రెండు మున్సిపాలిటీలను బీఆర్ఎస్ఏకపక్షంగా గెలుచుకోగా ఒక మున్సిపాలిటీలో మాత్రం హంగు ఏర్పాటు కానుంది. సాధారణంగా అధికార పార్టీ ఎక్కువ స్థానాలను గెలుచుకుంటుంది. కానీ మేడ్చల్లో మాత్రం ఓటర్ల గులాబీవైపు మొగ్గు చూపారు. బుధవారం మేడ్చల్ నియోజకవర్గంలోని ఎల్లంపేట, ఆలియాబాద్, మూడుచింతపల్లి మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నకారణంగా ఆ పార్టీ నేతలు మూడు మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటామన్న ధీమా వ్యక్తం చేశారు. పలుచోట్ల తమ అధికార ప్రాబల్యాన్ని ప్రదర్శించి, ఓట్లు దండుకోవాలని భావించారు. కానీఓటర్లు మాత్రం తమ పాలనలో ప్రజలు సంక్షేమానికి పెద్దపీట వేసిన బీఆర్ఎస్సే గెలిపించారు. గ్రామీణ వాతావరణం ఉన్న మూడుచింతపల్లి మున్సిపాలిటీలో అత్యధిక స్థానాలను



బీఆర్ఎస్కైవసం చేసుకుంది. ఆ మున్సిపాలిటీలో 24 స్థానాలు ఉండగా ఏకంగా 14 స్థానాలను కైవసం చేసుకుంది. ఆ తర్వాత కాంగ్రెస్ 09 స్థానాల్లో గెలవగా బీజేపీ ఒక స్థానికే పరిమితం అయింది.ఎల్లంపేట మున్సిపాలిటీల 24 వార్డులకు గాను 12 వార్డులను బీజేపీ చేజిక్కించుకోగా కాంగ్రెస్ 8 స్థానాలను దక్కించుకుంది. బీజేపీ 4 స్థానాలు గెలుచుకోగలిగింది. ఆలియాబాద్3 మున్సిపాలిటీలో మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య హోరాహోరీగా పోరు జరిగింది. 20 వార్డులకు గాను బీఆర్ఎస్ 7 స్థానాల్లో గెలుపొందగా కాంగ్రెస్ 8 స్థానాలు, బీజేపీ 3 స్థానాలుగెలుచుకున్నాయి. బీఎస్పీ ఒక స్థానాన్ని, స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానాన్ని కైవసం చేసుకున్నారు.అలియాబాద్ మున్సిపాలిటీ మొత్తం వార్డులు : 20 మొత్తం ఓటర్లు : 20,454మొత్తం పోలైన ఓట్లు : 16286(8210 మహిళలు, ం 8076 పురుషులు)శాతం : 79.62బీ ఆర్ఎస్ : 6118కాంగ్రెస్ : 5498 బీజేపీ : 2806మూడు చింతలపల్లి మున్సిపాలిటీ మొత్తం వార్డులు : 24మొత్తం ఓట్లు : 2283 పోలైన ఓట్లు 20,335( మహిళలు : 10,224,పురుషులు 10091 పోలింగ్ శాతం : 89.07బీ ఆర్ ఎస్ : 9644కాంగ్రెస్ : 8030బిజెపి : 148ఎల్లంపేట మున్సిపాలిటీ మొత్తం వార్డులు= 24మొత్తం ఓట్లు: 22581మొత్తం పోలైన ఓట్లు :18805(మహిళలు 9524. పురుషులు 9281)శాతం:83.28 BRS :6416 BJP:3326 CON+:6267 OTHERS: 1846

# సంగారెడ్డి,సదాశివపేటలో కాంగ్రెస్ హవా

## విజయంపై జగ్గారెడ్డి హర్షం

**సంగారెడ్డి, నేటిధాత్రి:** సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సంగారెడ్డి మున్సిపాలిటీలో మొత్తం 38 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 22 వార్డుల్లో విజయం సాధించింది. అలాగే బీఆరఎస్ 10, బీజేపీ 2 స్థానాల్లో గెలవగా.. ఇతరులు 4 వార్డుల్లో గెలిచారు. దీంతో ఛైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లింది. సదాశివపేటలో మొత్తం 26 వార్డుల్లో కాంగ్రెస్ 16, బీఆరఎస్ 8 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఒక్కో స్థానం దక్కించుకున్నారు.ఈ విజయంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఘనమైన విజయాన్ని అందించిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. 'పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు. అలాగే 'నేను ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను' అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహా, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో ఈ రెండు మున్సిపాలిటీలను సమగ్రంగా అభివృద్ధి చేస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హామీ ఇచ్చారు. కాగా.. ఈ రెండు మున్సిపాలిటీల్లో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం చేసి అభ్యర్థుల విజయానికి కీలక పాత్ర పోషించారు. బీఆరఎస్ నేతలు విస్తృ?తతంగా ప్రచారం చేసినప్పటికీ కాంగ్రెస్ పైచేయి సాధించింది.

# ఇబ్రహింపట్నంలో ఎగిరిన గులాబీ జెండా

## 24 వార్డుల్లో 13 స్థానాలను చేజిక్కుంచుకున్న పార్టీ

**రంగారెడ్డి, నేటిధాత్రి:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కౌంటింగ్ పూర్తయింది. బీఆరఎస్ అభ్యర్థులు ఎక్కువ వార్డులను కైవసం చేసుకోవడంతో ఇక్కడ బిఆరఎస్ పాగా వేసింది. మొత్తం 24 వార్డుల్లో బీఆరఎస్ 13 స్థానాల్లో విజయం సాధించింది. అధికార కాంగ్రెస్ పార్టీ 8 వార్డులను సొంతం చేసుకోగా.. బీజేపీ అభ్యర్థులు 2 వార్డుల్లో గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థి ఒక వార్డులో విజయం సాధించారు.గెలుపొందిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. 1వ వార్డు : బీజేపీ - ముత్యాల శ్యామల,2వ వార్డు: కాంగ్రెస్ - నీళ్ల భాను బాబు,3వ వార్డు: స్వంతంత్ర అభ్యర్థి - దాసరి మురళీకృష్ణ (90 మెజారిటీ)4వ వార్డు: బీఆరఎస్ - కొండ్రు ప్రవీణ్ కుమార్, 5వ వార్డు: బీఆరఎస్ - జెర్కొని మమత రాజు,6వ వార్డు: కాంగ్రెస్ - మహమ్మద్ అవినా బేగం,7వ వార్డు: బీఆరఎస్ - సుదర్శన్ రెడ్డి, 8వ వార్డు: కాంగ్రెస్ - వర్థ్య రాందాస్,9వ వార్డు: కాంగ్రెస్ - దారు రాఘవేంద్రరావు,10వ వార్డు: కాంగ్రెస్ - విజయం దొంతర మోని భార్గవి,11వ వార్డు: బీఆరఎస్ - కొండ్రు శ్రీలత,12వ వార్డు: బీఆరఎస్ - కొండిగారి త్రిలోక్ కుమార్13వ వార్డు: కాంగ్రెస్ - ఇందూరి శ్రీనివాస్,14వ వార్డు: కాంగ్రెస్ - ఎదుల్లా విజయలక్ష్మి,15వ వార్డు: బీఆరఎస్- క్యామ శంకర్ (100 ఓట్ల మెజారిటీ),16వ వార్డు: బీఆరఎస్ - అల్వాల జ్యోతి వెంకటరెడ్డి (343 మెజారిటీ ),17వ వార్డు: బీఆరఎస్ - మడుపు లక్ష్మమ్మ,18వ వార్డు: బీజేపీ - సిద్ధం భానుప్రియ19వ వార్డు: బీఆరఎస్ - ఆకుల యాదగిరి,20వ వార్డు: బీఆరఎస్ - మంద జయ,21వ వార్డు: బీఆరఎస్ - చిలుక బుగ్గ రాములు,22వ వార్డు: కాంగ్రెస్ - కప్పరి స్రవంతి,23వ వార్డు: బీఆరఎస్ - నీలం శ్వేతా24వ వార్డు: బీఆరఎస్ - గూడూరు గిరీశ్ గెలుపొందారు.

# నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## మహిళా సర్పంచ్ స్థానంలో వారి కుటుంబ సభ్యుల పెత్తనం ఏంటి
## ఎంపీడీఓ షగుప్త ఇర్ఫాత్



**జహీరాబాద్,నేటిధాత్రి:**జహీరాబాద్ - నియోజకవర్గ కేంద్రమైన న్యాల్కల్ మండల్ ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, తదితర కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా ప్రోటోకాల్ ను పాటించాలని, ప్రోటోకాల్ ను ఉల్లంఘించి పనులు చేపడితే ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులపై శాఖపరమైన చర్యలు తప్పవని న్యాల్కల్ మండల పరిషత్ అభివృ ద్ధి అధికారిణి షాగుప్త ఇర్ఫాత్ స్పష్టం చేశారు. ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయం సాధించి, ప్రమాణ స్వీకారం పట్టిన సర్పంచులు మాత్రమే పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. మహిళా సర్పంచుల స్థానంలో వారి వారి కుటుంబ సభ్యులు, అధికార, విపక్ష పార్టీ శ్రేణులు, నాయకులు,తదితరులు తాజాగా ఎన్నికైన సర్పంచులకు బదులుగా ఇతరులు.. ప్రోటోకాల్ ను ఉల్లంఘించి ప్రారంభోత్సవాలు చేపడితే ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులపై శాఖా పరమైన చర్యలు చేపట్టేందుకు జిల్లా పంచాయ తీరాజ్ శాఖాధికారులకు నివేదికలు పంపనట్లు పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు ప్రోటోకాల్ ను ఉల్లంఘించిన ప్రజా ప్రతినిధులు, కార్యదర్శులపై శాఖపరమైన చర్యలు తప్పవని ఎంపీడీవో హెచ్చరించారు. మండలంలోని 38 గ్రామ పంచాయతీల సర్పంచులు తప్పనిసరిగా నియమావళిని అనుసరించాలని ఆదేశించారు

# మహాశివరాత్రికి సర్వం సిద్ధం



**శాయంపేట.నేటిధాత్రి:**శాయంపేట మండల కేంద్రం లోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాల యంలో గల శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలను ఘ నంగా నిర్వహించుటకు ఏర్పా ట్లు చేస్తున్నట్లు దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు. 15వ తేదీ ఆది వారం ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ ప్రధమ రుద్రా భిషేకం ఆరు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అభిషే కాలు పూజలు నిర్వహిస్తా మని రాత్రి 9:30 గంటలకు శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తామని రాత్రి 12 గంటలకు లింగో ద్భవ పూజ శివపార్వతుల పంచులోహ విగ్రహాల ఊరే గింపు నిర్వహిస్తున్నట్లు కావు న భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగల రని చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు

# కోటగుళ్ళకు రూ.80 వేలతో నాగేంద్ర సహిత అర్ధనారీశ్వర తొడుగు బహుకరణ



**గణపురం,నేటిధాత్రి:**గణపురం మండల కేంద్రంలోప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు ములుగు జిల్లా వెంకటాపురం మండలానికి చెందిన తౌటిరెడ్డి భాస్కర్ రెడ్డి స్వర్ణలత దంపతులు ఆలయానికి నాగేంద్ర సహిత అర్ధనారీశ్వర తొడుగును రూ 80 వేలతో శుక్రవారం బహుకరించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి స్వర్ణలత దంపతులు స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలను సమర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



ఆలయానికి అర్ధనారీశ్వర తొడుగును బహూకరించిన భాస్కర్ రెడ్డి, స్వర్ణలత దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో నగరంపల్లి మాజీ సర్పంచ్ మాదాడి సత్యలక్ష్మి నారాయణరెడ్డి, బైరెడ్డి మహేందర్ రెడ్డి ,రమాదేవి, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి శైలజ దంపతులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండండి




**జహీరాబాద్,నేటిధాత్రి:**న్యాల్కల్ మండల పరిధిలోని హద్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కెనరా బ్యాంక్ హద్నూర్ శాఖ అధికారులు సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. అపరిచిత ఫోన్ కాల్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటిపి ఇతర వివరాలను తెలుపకూడదని, అజాగ్రత్త, అప్రమత్తత వల్ల నిరాశ్రయులుగా మారవద్దని బ్యాంక్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా హద్నూర్ గ్రామ సర్పంచ్ మతంశెట్టి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఓ టి పి, ఆన్లైన్ లింకులు, ఆకర్షిత చిత్రాల పట్ల అప్రమత్తంగా ఉండి, ఆన్లైన్ దొంగతనాల బారిన పడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారి ప్రశాంత్, పంచాయతి కార్యదర్శి ధనరాజ్, ఉప సర్పంచ్ రూబీనా షబ్బీర్ ఖాన్, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రామిసరీ నోటు అంటే ఏమిటి




**జహీరాబాద్,నేటిధాత్రి:**ఒకప్పుడు మనిషి మాట తర్వాత అంతగా విలువ ఇచ్చేది ప్రామిసరీ నోటుకే బాండు పేపర్ అంటారు. ఒకసారి మనిషి ఇచ్చే మాట కంటే కూడా ఎక్కువ విలువ దానికే ఉంటుంది ఎందుకంటే.? ఎటువంటి పేపరు లేకుండా అపద వచ్చిన వారికి కేవలం నమ్మకంతో డబ్బులు ఇస్తే తిరిగి నమ్మకంగా ఇచ్చేవారు. బాండు పేపర్ రాయించనిదే డబ్బులు ఇవ్వరంటే అవమానకరంగా భావించేవారు.! ఇప్పుడు "నమ్మకం" అనే మాటకు అర్థం లేదు. అందుకే పెద్ద పెద్ద ఒప్పందాలు ఏమైనా చేసుకునేది ఉంటే ప్రామిసరీ నోటు తప్పనిసరిగా వాడతారు. ఆ నోటు ఉంటే ఇంక తమ ఇచ్చిన సోమ్ము వేరే వాళ్ళు చచ్చినా ఎగ్గొట్టలేరు అనుకుంటారు కానీ, ఆ ప్రామిసరీ నోట్ రాయడానికి కూడా ఒక పద్ధతి ఉంది. (కోర్టు రూల్స్) ఇప్పుడు చెప్పబోయే రూల్స్ పాటిస్తేనే ఆ ప్రామిసరీ నోట్ చెల్లుతుంది. అప్పు ఇచ్చే వాళ్ళు అప్పు తీసుకునే వాళ్ళు ఇద్దరికీ కచ్చితంగా 18 ఏళ్లు నిండి ఉండాలి. లేకపోతే ఆ ప్రామిసరీ నోటు చెల్లదు. ప్రామిసరీ నోటు తయారు చేసేటప్పుడు ఇచ్చే వాళ్ళు తీసుకునే వాళ్ళు కచ్చితంగా అక్కడ ఉండాలి. ప్రామిసరీ నోట్ చెల్లే వ్యవధి మూడు సంవత్సరాలు. నోట్ మీద రెవెన్యూ స్టాంప్ అంటించి దానిపై అడ్డంగా సంతకం చేయాలి. ఆ రెవెన్యూ స్టాంప్ ధర మినిమం ఒక రూపాయి ఉండాలి. ప్రామిసరీ నోట్ పై కోటి రూపాయల వరకు అప్పుగా ఇవ్వచ్చు. అలా ఎక్కువ మొత్తంలో డబ్బు లావాదేవీలు ఉంటే న్యాయవాదిని కచ్చితంగా తీసుకెళ్లాలి. నేను ఫలానా వ్యక్తి దగ్గర అప్పు తీసుకున్నాను. తిరిగి ఆ వ్యక్తి కి గాని లేదా తను సూచించిన మరో వ్యక్తి కి గాని అప్పు గా తీసుకున్న డబ్బులను తిరిగి ఇచ్చేస్తాను. అనే పాయింట్ లేకపోతే ఆ ప్రామిసరీ నోట్ తయారు చేయించినా కూడా ఉపయోగం ఉండదు. మతిస్థిమితం లేని వ్యక్తులు ప్రామిసరీ నోటు రాస్తే ఆ నోట్లు చెల్లదు. ఒకవేళ అప్పు తీసుకున్న వ్యక్తి డబ్బును ఇవ్వకపోతే ఆ ప్రామిసరీ నోట్ తో డబ్బును తిరిగి వసూలు చేయవచ్చు. ఇవి ప్రామిసరీ నోట్ తయారు చేసేటప్పుడు దృష్టిలో పెట్టుకోవాల్సిన విషయాలు.


# జహీరాబాద్ మున్సిపాలిటీలో సంపూర్ణ మెజారిటీ ఏ పార్టీకి రాలేదు.




**జహీరాబాద్,నేటిధాత్రి:**జహీరాబాద్: జహీరాబాద్ మున్సిపాలిటీలో సంపూర్ణ మెజారిటీ ఏ పార్టీకి రాలేదు. మున్సిపాలిటీలోని 37 వార్డులకు గాను 19 కౌన్సిలర్లు ఉన్న పార్టీకే చైర్మన్ పీఠం దక్కుతుంది. కానీ కాంగ్రెస్ పార్టీకి 14 మంది కౌన్సిలర్లు గెలుపొందగా బీఆర్ఎస్ 15 మంది గెలుపొందారు. అదే విధంగా బీజేపీ 3, ఇండిపెండెంట్ 3, ఎంఐఎం 2 అభ్యర్థులు గెలుపొందారు. దీంతో సంపూర్ణ మెజార్టీ ఎవరికి రాకపోవడంతో చైర్మన్ పదవి పై ఉత్కంఠ నెలకొంది.

# టిప్పర్ బోల్తా డ్రైవర్ దుర్మరణం






**శాయంపేట,నేటిధాత్రి:**శాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శాయంపేట మండలం మాందారిపేట గ్రామ శివారులో క్వారీ నుండి రోడ్డు మార్గంలో ప్రయాణిస్తున్నపుడు శుక్రవారం టిప్పర్ బోల్తాపడిన సంఘటనలో డ్రైవర్ కోలగాని దేవేందర్ (28) మృతి చెందాడని ఎస్ఐ పరమేష్ తెలిపారు వారి వద్ద నున్న కంకర మిషన్ వద్ద టిప్పర్ ద్వారా కంకర తరలి స్తుండగా అదుపుతప్పి బోల్తా పడడంతో అక్కడికక్కడే మృ తి చెందాడని తెలిపారు. మృతదేహానికి శవపరీక్ష కోసం ఆసుపత్రి తరలిస్తున్నట్లు తెలి పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

# జహీరాబాద్ 14వ వార్డులో ఎంఐఎం అభ్యర్థి మొహమ్మద్ రఫీ ఘన విజయం



**జహీరాబాద్,నేటిధాత్రి:**జహీరాబాద్ మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థి మొహమ్మద్ రఫీ విజయం సాధించారు. ఆయన తన సమీప ప్రత్యర్థిపై 107 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఫలితాలు వెలువడగానే ఎంఐఎం కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ప్రజల నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని మొహమ్మద్ రఫీ తెలిపారు. ఈ ఎన్నికలు సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గంలో జరిగాయి

# 33 వ వార్డు ప్రజలకు మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికైన మాధవి రమేష్ కృతజ్ఞతలు



**వనపర్తి ,నేటిదాత్రి:**వనపర్తి జిల్లా కేంద్రంలో 33 వ వార్డు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి ఇంటి ఏరియా మున్సిపల్ కౌన్సిలర్ గా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత ఎస్ ఎల్ ఎన్ రమేష్ సతీమణి మాధవి విజయం సాధించారు ఈ మేరకు 33 వార్డు ప్రజలకు ఎస్ ఎల్ ఎన్ మాధవి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ గా నియమించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి కి విజ్ఞప్తి చేశారు ఈ మేరకు మున్సిపల్ కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికైనందుకు 33 వ వార్డు ప్రజల తరఫున వారికి కృతజ్ఞతలు తెలిపారు

# పరకాల మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

## బిఆర్ఎస్ 6,బిజేపీ 3 స్థానాలు



**పరకాల,నేటిధాత్రి:**పరకాల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది.మొత్తం 22 వార్డులలో జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 13 కౌన్సిలర్ స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీ సాధించింది.దీంతో పరకాల మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం అయింది.ఎన్నికల ఫలితాల ప్రకారం 22 స్థానాల్లో 13 సీట్లు దక్కించుకోవడంతో కాంగ్రెస్‌కు పూర్తి ఆధిక్యం లభించింది. మేజిక్ ఫిగర్ 12 కాగా,కాంగ్రెస్ దానికంటే ఒక సీటు ఎక్కువ సాధించింది.ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. ఫలితాలు వెలువడిన వెంటనే కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు.పట్టణంలోని పలు ప్రాంతాల్లో సంబరాలు కనిపించాయి.బీఆర్ఎస్ పార్టీ 6 స్థానాలతో రెండో స్థానంలో నిలిచింది.బీజేపీ 3 సీట్లు సాధించి తమ ఉనికిని చాటుకుంది.మున్సిపల్ పాలనలో ఇకపై కాంగ్రెస్ కీలక పాత్ర పోషించనుంది.చైర్మన్ పదవి కాంగ్రెస్ కే దక్కుతుంది.పట్టణ అభివృద్ధి,మౌలిక వసతుల మెరుగుదల,పారిశుధ్యం,తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై కొత్త పాలకవర్గం దృష్టి సారించనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

.గెలిచిన అభ్యర్థులు వీరే 1వ వార్డు వెంకట స్వామి దుబాసి(బిఆర్ఎస్),2వ వార్డుశ్యామల(బిఆర్ఎస్),3వ వార్డు పోరండ్ల మౌనిక(కాంగ్రెస్),4వ వార్డు ఏకు దివ్య(కాంగ్రెస్),5వ వార్డు గొడుగు రజిత (బిఆర్ఎస్),6వ వార్డు రాణి తుమ్మల(బిఆర్ఎస్),7వ వార్డు -- సునీల్ కుమార్ పావుశెట్టి(కాంగ్రెస్),8వ వార్డు నల్లెల కుమార్(కాంగ్రెస్),9వ వార్డు బెజ్జంకి పూర్ణాచారి(బిజెపి),10వ వార్డు లావణ్య పసుల (కాంగ్రెస్),11వ వార్డు గుడెల్లి సాధన్ కుమార్(కాంగ్రెస్),12వ వార్డు ఆకుల లావణ్య (బిజెపి),13వ వార్డు మాధవి లత (కాంగ్రెస్),14వ వార్డు పడిదల దీప్తి (బిఆర్ఎస్),15వ వార్డు విజయ్ కుమార్(బిజెపి),16వ వార్డు బండి శ్రీదర్(కాంగ్రెస్),17వ వార్డు బొచ్చు సుభద్ర(కాంగ్రెస్),18వ వార్డు రేగూరి కరుణ,(బిఆర్ఎస్),19వ వార్డు శ్రీనివాస్ కొయ్యడ (కాంగ్రెస్),20వ వార్డు పాలకుర్తి శ్రీనివాస్ (కాంగ్రెస్),21వ వార్డు సూదమల్ల రమేష్ (కాంగ్రెస్),22వ వార్డు అల్లే దశరథం(కాంగ్రెస్) లు గెలుపు బాటలో నిలిచారు.

# ప్రజల మనసు గెలిచిన పావుశెట్టి సునీల్

## ప్రజల నమ్మకమే నా గెలుపు పునాది



**పరకాల,నేటిధాత్రి:**పరకాల మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డు ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పావుశెట్టి సునీల్ కు ఘన విజయాన్ని కట్టబెట్టారు. 173 ఓట్ల మెజారిటీతో ఆయన సాధించిన ఈ విజయం పట్టణ రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించింది. ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడిగా సునీల్ తన ప్రజాదరణను నిరూపించుకున్నారు.ప్రజల మనసును గెలుచుకుంటూ 173 ఓట్ల మెజారిటీతో ప్రత్యర్థిపై ఆధిక్యం సాధించి విజేతగా నిలవడంతో సునీల్ గెలుపుతో వార్డులో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.తాను ప్రచారంలో భాగంగా ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని అభివృద్ధి హామీలు ఇచ్చిన సునీల్‌కు ఓటర్లు విశ్వాసం వ్యక్తం చేశారు.తాగునీరు,డ్రైనేజీ,రోడ్లు,వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.మొత్తంగా సునీల్ విజయం సాధించడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందాన్ని నింపింది.ఎన్నికల ప్రచారంలో మొదటి నుంచే ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకున్న సునీల్ కు అదే ఆయనకు ఈ ఘన విజయానికి బలమైన పునాది అయింది.స్పష్టమైన మెజారిటీ సునీల్ పై ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది.



ఈ విజయం కేవలం వ్యక్తిగత గెలుపు మాత్రమే కాదు,ప్రజల అభిమానం,విశ్వాసం,ఆశల ప్రతిఫలంగా భావిస్తున్నారు.ఈ సందర్భంగా ఇది నా విజయం కాదు,నావార్డు కుటుంబం విజయం" అని తెలిపారు.ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానని, పారదర్శక పాలన అందిస్తానని ప్రతి సమస్యకు సమయపాలనతో పరిష్కారం చూపిస్తానని చెప్పారు.చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించే దిశగా సునీల్ సిద్ధమవుతున్నారు. ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేయడం తన ధ్యేయమని సునీల్ స్పష్టం చేశారు.పరకాల రాజకీయాల్లో సునీల్ విజయం కొత్త అధ్యాయానికి నాంది పలికింది.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తారనే ఆశాభావం వ్యక్తమవుతోంది. 7వ వార్డు ప్రజల తీర్పు సునీల్ నాయకత్వానికి బలమైన మద్దతుగా నిలిచిందని చెప్పవచ్చు.

# హన్మకొండ మరియు వరంగల్ ఉమ్మడి జిల్లా కోర్టు అవరణలో మెగా హెల్త్ క్యాంప్

## ప్రారంభించిన జిల్లా న్యాయమూర్తి శ్రీమతి అపర్ణాదేవి:-



**వరంగల్,నేటిధాత్రి:** శుక్రవారం అదాలత్ కోర్టు ప్రాంగణంలో ఎన్ఎస్ఆర్ హాస్పిటల్స్, అపోలో సౌజన్యంతో హన్మకొండ, వరంగల్ బార్ అసోషియేషన్స్ ఆధ్వర్యంలో జరిగిన మెగా హెల్త్ క్యాంపును జిల్లా జడ్జి శ్రీమతి అపర్ణాదేవి ప్రారంభించారు. ఇట్టి సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా వుంటేనే న్యాయవాదులు ప్రజలకు మంచి సేవలందించ గలరని, వివిధ అనారోగ్య కారణాలతో ఇటీవల కొంతమంది అడ్వకేట్లు అకాల మరణం చెందారని ఆవేదన



చెందారు. ముఖ్యంగా గుండె పోటుతో మరణాలు పెరిగిపోయాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో ఉచిత ఈసిజీ, టుడీ ఈకో వంటి పరీక్షలు నిర్వహించడం సంతోషకరమైన విషయమని అన్నారు. హన్మకొండ బార్ అసోషియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ మాట్లాడుతూ మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడానికి సహకరించిన ఎన్ఎస్ఆర్ హాస్పిటల్స్, అపోలో సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. అడ్వకేట్స్ సంక్షేమం కోసం బార్ అసోషియేషన్ అంకితభావంతో పని చేస్తున్నదని అన్నారు. ఈ హెల్త్ క్యాంపులో జూనియర్, సీనియర్ అడ్వకేట్లు పాల్గొని వివిధ పరీక్షలు చేయించుకొన్నారని సంతోషం వెలిబుచ్చారు. మహిళా అడ్వకేట్ల కోసం గైనకాలజీ స్పెషలిస్టులు వచ్చి సేవలందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అడ్వకేట్స్ బార్ అసోషియేషన్ అధ్యక్షులతో పాటు రెండు బార్ల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం
చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్ళు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను వింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం
మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444
మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# జోరు వర్షంలో..మొక్కజొన్నతో ఇలా ట్రై చేయండి!



నేటిధాత్రి,డెస్క్:
చిటపట వర్షంతో వాతావరణం కాస్త ఆహ్లాదకరంగా హాయిగా ఉంటుంది. ఈ చలిలో చక్కగా వేడి వేడి పకోడీలు లేదా అప్పుడే కాల్చిన మొక్కజొన్న కంకిలు తింటుంటేే సామిరంగా..ప్రాణం భలే హాయిగా ఉంటుంది. ప్రస్తుతం ఉరుకులు పరుగులు జీవితం కారణంగా అలాంటి ఆనందాలే మరిచిపోతున్నాం. దీనికి తోడు అందరూ ఉద్యోగాలు, చదువులు పేరుతో పట్టణాల బాటపట్టడంతో..అవన్నీ మర్చిపోవాల్సి వస్తుంది.
ఐతే పట్టణాల్లో వాటి ప్లేస్లో మార్కెట్లో ఎక్కువగా స్వీట్కార్న్లు వచ్చాయి. కనీసం వీటితో ఈ జోరు వానలో నాటి జ్ఞాపకాలను నెమరువేసుకోవచ్చు హాయిగా. ఈ స్వీట్ నాటు మొక్కజొన్నలు స్థానంలో వచ్చిన ఈ స్వీట్ కార్న్తో అలనాటి ఆ సంతోషాన్ని ఆస్వాదిద్దామా! ఇక ఆలస్యం ఎందుకు వాటితో చేసే స్నాక్ ఐటెం ఏంటో చూసేద్దాం

స్వీట్ కార్న్ వడలు తయారీ విధానం

కావాల్సిన పదార్థాలు
స్వీట్ కార్న్ పెద్దది-ఒకటి
జీలకర్ర- 1 టేబుల్ స్పూన్
ఎండు మిర్చి పొడి-1 టేబుల్ స్పూన్
సెనగపిండి- 3 టేబుల్ స్పూన్
బొంబాయి రవ్వ-1 టేబుల్ స్పూన్
బియ్యపిండి-1 టేబుల్ స్పూన్
సన్నగా తరిగిన కొత్తిమీర, వెల్లుల్లి, పచ్చిమిర్చి, క్యాప్సికమ్ (సరిపడా) తయారీ విధానం: స్వీట్కార్న్ఉడికించుకుని వలిచి మెత్తగా రుబ్బుకోవాలి. ఆ తర్వాత పైన చెప్పినవి ఓ మిక్సింగ్ బౌల్లోకి తీసుకుని, రుబ్బిన స్వీట్కార్న్ మ్రిమంలో కలుపుకోవాలి.,రుచికి సరిపడా ఉప్పు వేసి వడలు మాదిరిగా చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని డీప్ ఫ్రై చేసుకోవాలి లేదా నాన్స్టిక్ పాన్లో కొద్ది మోతాదు. ఆయిల్ వేసుకుని డీప్ ఫై చేసుకోవాలి. ఆ తర్వత వాటిని టమాటా, పుదీనా చెట్నీ గానీ, టమాటా కెచప్తో గాని తింటుంటే ఆ రుచే వేరబ్బా!

## స్వీట్కార్న్.. మొక్కజొన్న.. రెండింటిలో ఏవి మంచివంటే..

దేశీబుట్ట అంటే మనకు వర్షాకాలంలో లభించే మొక్కజొన్న కంకులు అని అర్థం. అసలు చాలా మందిలో ఈ కంకులు తింటే మంచిదేనా అనే అనుమానం కలగడం సహజం. వీటితో పాటు స్వీట్కార్న్ కూడా ఎక్కువగా లభిస్తాయి.. ఈ రెండింటిలో ఏవి ఆరోగ్యానికి మంచివంటే..

### హైలైట్:

మొక్కజొన్నలో చాలా రకాలు స్వీట్ కార్న్, మొక్కజొన్నలో ఏది ఆరోగ్యమంటే..
మొక్కజొన్న కంకుల బిజినెస్ కూడా విస్తరిస్తుంది. చాలా చోట్ల రహదారుల పక్కన మొక్క జొన్న కంకులను అమ్ముతూ ఉంటారు. ఈ మొక్క జొన్న కంకులలో కూడా రెండు రకాలు ఉంటాయి. అవి 1) స్వీట్ కార్న్ 2) దేశీబుట్టా. స్వీట్ కార్న్ అనేది ఏడాది పొడవునా, సీజన్ లతో సంబంధం లేకుండా మనకు లభిస్తూ ఉంటుంది. కానీ దేశీబుట్టా మాత్రం మనకు కేవలం వర్షాకాలం సీజన్ లో మాత్రమే లభిస్తుంది. కావున అనేక మంది వర్షాకాలం సీజన్ లో దేశీబుట్టా మొక్క జొన్న కంకులను తినేందుకు ఆసక్తిని చూపిస్తారు. ఈ మొక్క జొన్న కంకులకు ధర కూడా అంతలా ఉండకపోవడంతో అనేక మంది ఈ వర్షకాలం సీజన్ లో వీటిని ఖరీదు చేసి రకరకాల ఆహార పదార్థాలు, పాయసాలు చేసుకుంటూ ఉంటారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు మొక్క జొన్న కంకులు తినేందుకు ఎదురుచూస్తూ ఉంటారు. ఈ మొక్క జొన్న కంకులతో మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి పెద్దగా ఎవరూ పట్టించుకోరు. కేవలం ఈ మొక్క జొన్న కంకులను ఒక్క రోజు మాత్రమే తింటారు కనుక ఎటువంటి ఆందోళనలు, భయాలు పెట్టుకోకుండా తృప్తిగా వాటిని ఆరగిస్తారు. ఈ రెండు రకాల మొక్క జొన్న కంకులతో అనేక రకాల వెరైటీలను చేసుకోవచ్చు. కంకులతో పిండిలా చేసుకుని గారెలు లేదా వాటిని రుబ్బుకుని పాయసంలా చేసుకుని ఆరగిస్తారు. అంతే కాకుండా వేరే రకాల ఆహార పదార్థాలను కూడా చేసుకుంటారు.
కానీ కొంత మందిలో ఒక రకమైన సందేహం కలుగుతుంది. అసలు స్వీట్ కార్న్ మరియు దేశీబుట్టా జాతులలో ఏది ఆరోగ్యానికి మంచిది? అని. ఈ ప్రశ్నకు న్యూట్రీషియనిస్టులు ఏం చెప్పారో ఇప్పుడు చూద్దాం.
మనకు ఏడాది పొడవున లభించే స్వీట్ కార్న్ కానీ కేవలం వర్షాకాలంలో మాత్రమే లభించే దేశీబుట్టాను కానీ తీసుకున్నపుడు దేని ప్రయోజనాలు దానికే ఉంటాయి. దేని ఆకర్షణ విధానాలు దానికే ఉంటాయి. కావున ఈ రెండు వెరైటీలలో ఏది ఉత్తమం అని చాలా మంది ఆలోచిస్తారు. ఒక వ్యక్తి రెండు రకాల వెరైటీలను తీసుకున్నపుడు ఏ వెరైటీ ఉత్తమంగా పని చేస్తుందనే విషయం గురించి ప్రముఖ సెలబ్రెటీ న్యూట్రీషియనిస్ట్ ఒకరు ఈ విధంగా చెప్పుకొచ్చారు. ఆయన సోషల్ మీడియా వేదిక ఇన్స్టాగ్రామ్లో ఒక సుదీర్ఘ పోస్టును పంచుకున్నారు. ఆయన చెప్పిన దాని ప్రకారం..
స్వీట్ కార్న్ ను హైబ్రిడ్ విత్తనాల నుంచి పండిస్తారు. ఈ జాతి మొక్క జొన్న కంకులు పెరిగేందుకు చాలా రకాల పోషకాలు అవసరం ఉంటాయి. ఇది చాలా తీపిగా ఉండడం వలన దీనిలో ఉండే పోషకాల సాంద్రత కూడా తక్కువగా ఉంటుంది. ఇది పండేందుకు మనం చాలా రకాల పురుగు మందులను వాడాల్సి వస్తుంది. ఇది పెద్ద మొత్తంలో పండించడం వలన దానిలో ఉండే పోషక విలువలు దెబ్బతింటాయి. ఇలా పురుగు మందులను అధికంగా వాడడం వలన పర్యావరణం దెబ్బ తింటుంది. మరియు వీటిల్లో ఉండే పోషక విలువలు హరించుకుపోతాయి. మరియు ఇందులో అధిక మొత్తంలో షుగర్ కంటెంట్, తక్కువ మొత్తంలో ఫైబర్ కంటెంట్ ఉంటుంది. ఈ విషయాన్ని అంతగా ఎవరూ పట్టించుకోరని న్యూట్రీషియనిస్ట్ తెలిపారు.
మన దేశీయ మొక్క జొన్న రకం దేశీ బుట్టా విషయానికి వస్తే మాత్రం ఈ మొక్క జొన్న రకంలో దాదాపు 3000పై చిలుకు వెరైటీలు ఉన్నాయి. అంతే కాకుండా ఈ జాతి మొక్క జొన్న పంటను పెంచడం చాలా సులువు. ఇది కేవలం నీరు, ఎరువు లతో సులభంగా పెరుగుతుందని న్యూట్రీషియనిస్ట్ వివరించారు. ఈ మొక్క జొన్న జాతిని ఇతర పంటలలో అంతర పంటగా కూడా వేస్తారు. ఇలా అంతర పంటగా వేయడం వలన ఇవి ఎటువంటి తెగుళ్లు సోకకుండా ఉండేందుకు సహాయపడతాయి. కావున వీటికి పురుగుమందులు ఎక్కువగా పిచికారీ చేయాల్సిన అవసరం ఉండదు. ఈ మొక్క జొన్న పొత్తులు స్వీట్ కార్న్లా కాకుండా పరిపక్వత చెంది ఉంటాయి. ఇందులో ఉండే పోషకాల వలన శరీరంలోని బ్లడ్ షుగర్ అదుపులో ఉంటుంది. స్వీట్ కార్న్ లో అధికంగా ఉండే షుగర్ స్థాయిలు ఈ జాతి మొక్క జొన్న కంకులలోకి వచ్చేసరికి కాంప్లెక్స్ స్టార్చ్లా మార్చబడతాయి.





దేశీ బుట్టాలో ఉన్న అధిక ఫైబర్ కంటెంట్ వలన మన రక్తంలో ఉన్న గ్లూకోజ్ లెవల్స్ కూడా ఇంప్రూవ్ అవుతాయి. దీనివలన మన జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుందని న్యూట్రీషియనిస్ట్ తెలిపారు. స్వీట్ కార్న్ అనేది ఏడాది మొత్తం పాటు లభిస్తుంది. కానీ దేశీ బుట్టా అనేది కేవలం రెయినీ సీజన్ లో మాత్రమే లభిస్తుంది కావున ఈ రెయినీ సీజన్ లో దేశీ బుట్టా మొక్క జొన్న కంకులను తినేందుకు మొగ్గు చూపమని న్యూట్రీషియనిస్ట్ తెలిపారు. స్వీట్ కార్న్ తో పోల్చుకుంటే, దేశీ బుట్టా జాతి కంకులతో శరీరానికి మాత్రమే కాకుండా పర్యావరణానికి కూడా మేలు కలుగుతుంది. అందువలన ఈ రెయినీ సీజన్ లో స్వీట్ కార్న్ కన్నా దేశీ బుట్టా కంకులను తీసుకోవడమే ఉత్తమంఅని న్యూట్రీషియనిస్టులు తెలిపారు.



స్వీట్ కార్న్ అనేది కేవలం రుచికరమైన స్నాక్ మాత్రమే కాదు, ఆరోగ్యానికి మేలు చేసే పోషక ఆహారంగా గుర్తింపు పొందింది. ఇందులో న్యూట్రిషన్ పరంగా ఎన్నో విలువైన అంశాలు ఉన్నాయి, ఇవి మన శరీరాన్ని శక్తివంతంగా, ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడతాయి. శరీరానికి అవసరమైన పోషకాలు స్వీట్ కార్న్లో మెగ్నీషియం, ఐరన్, కాపర్, జింక్ వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో హార్మోన్ల సమతుల్యత, రక్త సంచారం, కండరాల పనితీరు వంటి అనేక ప్రాథమిక కార్యకలాపాలను సజావుగా కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. జీర్ణక్రియకు సహాయపడుతుంది స్వీట్ కార్న్లో ఫైబర్ అధికంగా ఉండటం వలన జీర్ణక్రియ మెరుగవుతుంది. మలబద్ధకం, గ్యాస్, ఆమ్లపిత్తం వంటి సమస్యలను ఇది తగ్గించడంలో సహాయపడుతుంది. పేగుల ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తుంది. ఎముకలు, గుండె, కిడ్నీలకు మేలు ఇందులో ఉన్న ఖనిజాలు ఎముకల బలాన్ని పెంచుతాయి. గుండె ఆరోగ్యంగా పనిచేయడానికి అవసరమైన పోషకాల్ని అందిస్తాయి. కిడ్నీల పనితీరుపైనా మంచి ప్రభావం చూపుతాయి. బరువు పెరగాలనుకునేవారికి ఉత్తమం ఒక కప్పు స్వీట్ కార్న్లో సుమారు 342 క్యాలరీలు ఉంటాయి. అధిక శక్తి అవసరమవుతున్నవారు లేదా బరువు పెరగాలనుకునే వారు తమ డైట్లో దీనిని చేర్చుకోవచ్చు. క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తుంది స్వీట్ కార్న్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంతో శరీరంలో ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గించి, కోలన్ క్యాన్సర్ వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. షుగర్ ఉన్నవారికి ఉపయోగపడుతుంది స్వీట్ కార్న్లో ఉండే ఫైటోకెమికల్స్ రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. పేషెంట్లు తగిన పరిమితిలో తీసుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. రోజువారీ ఆహారంలో స్వీట్ కార్న్ను చేర్చుకుంటే రుచి మాత్రమే కాదు, ఆరోగ్యానికి అనేక రకాల లాభాలు కూడా పొందవచ్చు. శక్తివంతమైన శరీరం, బలమైన ఇమ్యూనిటీ కోసం ఈ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తప్పనిసరిగా డైట్లో చేర్చండి.

# వెల్లుల్లి రెబ్బలను ఇలా తయారు చేసి తాగండి



వెల్లుల్లిపాయలను మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. వీటి వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లి వంటకాలకు రుచిని అందించడమే కాదు, మనకు ఆరోగ్య ప్రయోజనాలను కూడా ఇస్తుంది. అందుకనే రోజూ ఉదయం 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తినాలని చెబుతుంటారు. అయితే వెల్లుల్లి ఘాటుగా ఉంటుంది కనుక దాన్ని తినడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. కానీ వెల్లుల్లి రెబ్బలను నీటిలో వేసి మరిగించి డికాషన్లా తయారు చేసి తాగవచ్చు. ఇందులోనే అవసరం అనుకుంటే రుచి కోసం కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఈ వెల్లుల్లి రెబ్బల టీని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. దీన్ని తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. మనకు కలిగే పలు వ్యాధులను నయం చేయడంలో వెల్లుల్లి ఎంతగానో పనిచేస్తుంది.

# సపోటా పండ్లలో అనేక పోషకాలు



ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అందులో భాగంగానే మనకు ఏడాది పొడవునా లభించే పండ్లతోపాటు సీజన్లను బట్టి లభించే పండ్లు కూడా మార్కెట్లో అందుబాటులో ఉంటాయి. అయితే కొన్ని రకాల పండ్లను చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. అలాంటి పండ్లలో సపోటా పండ్లు కూడా ఒకటి. ఇవి తియ్యగా ఉన్నప్పటికీ చాలా మంది వీటిని తినరు. కానీ సపోటా పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. సపోటా పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల సపోటా పండ్లను తింటే సుమారుగా 140 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 34 గ్రాములు, చక్కెరలు 15 గ్రాములు, ఫైబర్ 9 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, కొవ్వులు 2 గ్రాములు లభిస్తాయి.

# మన వంటల్లో చింతకాయలను ఉపయోగిస్తే ఎక్కువ మేలు

చింత పండను మనం వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. పప్పు, చారు, సాంబార్ వంటి వంటలతోపాటు పులిహోర, స్వీట్లు, పులుసు వంటి వంటల్లోనూ చింత పండును వేస్తుంటారు. ఇది చాలా పుల్లగా ఉంటుంది కనుక వంటల్లో వేసి పులుపు కోసం ఉపయోగిస్తుంటారు. చింత పండును వేస్తే వంటలకు చక్కని రుచి వస్తుంది. అయితే మీకు తెలుసా..? చింత పండు కన్నా చింత కాయల్లోనే అధిక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు చింతకాయల్లో ఉంటాయి. చింతపండు కన్నా చింతకాయలను ఉపయోగిస్తేనే ఎక్కువ మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. చింత కాయలను నేరుగా తినలేరు. కానీ వీటిని వంటల్లో ఉపయోగించవచ్చు. వీటితో పచ్చడి, సూప్. కూరలు, పులిహోర వంటివి చేసి తినవచ్చు. దీంతో పలు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**అధికంగా విటమిన్ సి..**

చింతపండులో కన్నా చింతకాయల్లోనే విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. అందువల్ల చింత పండు కాస్త తియ్యగా ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ కాయ మాత్రం చాలా పుల్లగా ఉంటుంది. అందుకు అందులో ఉండే విటమిన్ సి నే కారణం అని చెప్పవచ్చు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. మహిళలకు చింతకాయలు ఎంతగానో మేలు చేస్తాయి. అందుకనే గర్భంతో ఉన్న మహిళలను చింతకాయలు తినాలని చెబుతుంటారు. వారికి కూడా
ఆ సమయంలో పుల్లగా ఏమైనా తినాలని అనిపిస్తుంది. అందువల్ల
ఆ సమయంలో చింతకాయలను తింటే మేలు జరుగుతుంది.

**మలబద్దకానికి చెక్..**

చింతకాయలను తింటే ఫైబర్ అధికంగా లభిస్తుంది. చింత పండులో ఇది తక్కువగా ఉంటుంది. చింతకాయలను తింటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీంతో మలబద్దకం తగ్గిపోతుంది. చింతకాయల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. ఇవి గ్యాస్, పొట్ట ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. చింతకాయలు సహజసిద్ధమైన లాక్సేటివ్గా కూడా పనిచేస్తాయి. ఎంతటి తీవ్ర మలబద్దకాన్ని అయినా సరే తగ్గిస్తాయి. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. చింతకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా చింత పండు కన్నా ఆకుపచ్చ రంగులో ఉండే కాయల్లోనే అధికంగా యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కాయ పండుగా మారే కొద్దీ అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల శాతం తగ్గుతుంది. చింతకాయల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**వాపులు, నొప్పులకు..**

చింతకాయల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. చింతకాయల్లో ఉండే సమ్మేళనాలు షుగర్ లెవల్స్ను తగ్గిస్తాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఈ కాయల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు షుగర్ను నియంత్రిస్తాయి. అందువల్ల డయాబెటిస్
ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఈ కాయల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటే ఇన్ఫెక్షన్లు తగ్గిపోతాయి. చింతకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్ను సంరక్షిస్తాయి. ఈ కాయల్లో ప్రొ సయనైడిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి లివర్లో ఉండే వ్యర్థాలను బయటకు పంపి లివర్ను క్లీన్ చేస్తాయి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. ఇలా చింతకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే కొందరికి ఈ కాయలను తింటే గ్యాస్ సమస్య రావచ్చు. అలాంటి వారు చింతకాయలకు దూరంగా ఉండాలి.

# దానిమ్మ ఆకుల నీళ్లను రోజూ తాగితే ఎన్నో లాభాలు..

దానిమ్మ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. చూసేందుకు ఈ పండ్లు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. చాలా మంది ఈ పండ్లను ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే దానిమ్మ పండ్లు మాత్రమే కాదు, దానిమ్మ ఆకులు కూడా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ ఆకుల్లో ఎన్నో ఔషధ విలువలు ఉంటాయి. దానిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుంటే ఎంతో లాభం కలుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ నీళ్లను తాగడం వల్ల పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని అంటున్నారు. దానిమ్మ ఆకుల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి మనకు పోషణను అందించడంతోపాటు రోగాల నుంచి బయట పడేలా చేస్తాయి. దానిమ్మ ఆకుల నీళ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తాగినా అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు.



**నిద్రలేమి సమస్యకు..**

దానిమ్మ ఆకుల నీళ్లను తాగితే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ ఆకుల్లో ఉండే సమ్మేళనాలు పొట్టలో ఉండే అసౌకర్యాన్ని తొలగిస్తాయి. కడుపు నొప్పి నుంచి బయట పడేలా చేస్తాయి. ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగితే విరేచనాలు తగ్గుతాయి. అజీర్తి, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. దానిమ్మ ఆకుల నీళ్లను తాగడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. దానిమ్మ ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ ఆకులు యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలను కూడా కలిగి ఉంటాయి. అందువల్ల ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, గొంతు నొప్పి వంటి సమస్యలు తగ్గిపోతాయి.

**చర్మ సంరక్షణకు..**

దానిమ్మ ఆకుల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ ఆకులతో పేస్ట్ను తయారు చేసి రాస్తుంటే చర్మంపై కలిగే అసౌకర్యం, దురద, గజ్జి, తామర, మొటిమలు వంటి చర్మ సమస్యలు తగ్గుతాయి. చర్మం వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. చర్మంపై ఉండే ఎరుపుదనం పోతుంది. దానిమ్మ ఆకుల నీళ్లను తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. దీంతో కణాలు పునరుత్తేజం చెందుతాయి. ముఖ్యంగా చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఈ ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**షుగర్ నియంత్రణకు..**

ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగుతుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ప్రీ డయాబెటిస్ లేదా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఈ నీళ్లు మేలు చేస్తాయి. రోజూ ఈ నీళ్లను తాగుతుంటే షుగర్ను అదుపులో ఉంచుకోవచ్చు. దానిమ్మ ఆకులతో నీళ్లను తయారు చేసిన తరువాత గోరు వెచ్చగా ఉన్నప్పుడు సేవించాలి. అవసరం అనుకుంటే రుచి కోసం తేనె, నిమ్మరసం కలుపుకోవచ్చు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు ఈ నీళ్లను తాగకూడదు. చిన్నారులకు ఈ నీళ్లను తాగించకూడదు. అలర్జీలు ఉన్నవారు కూడా ఈ నీళ్లను తాగడం మంచిదికాదు. దానిమ్మ ఆకులు చాలా శుభ్రంగా ఉండేవి తీసుకుని నీళ్లను తయారు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా ఈ నీళ్లను తాగితే అనేక లాభాలను పొందవచ్చు.

# బాదం టీ తో అనేక లాభాలు



రోజూ ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి మళ్లీ నిద్రించే వరకు చాలా మంది టీ, కాఫీలను సేవిస్తుంటారు. టీ, కాఫీలను తాగడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. శరీరం ఉత్తేజంగా మారుతుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. తల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే టీ, కాఫీలను అతిగా తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. అందుకు బదులుగా ఆరోగ్యకరమైన పానీయాలను తాగాల్సి ఉంటుంది. అలాంటి వాటిల్లో బాదం టీ కూడా ఒకటి. బాదం పాలతో లేదా బాదం పొడితో బాదం టీని తయారు చేస్తారు. ఇది రుచిగా ఉండడమే కాదు, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా బయట కాకుండా ఇంట్లో బాదం టీని తయారు చేసి తాగితే దాంతో అనేక లాభాలను పొందవచ్చు. బాదంపప్పును పోషకాలకు గనిగా చెబుతారు. అందువల్ల బాదం టీ ని తయారు చేసి తాగితే రుచికి రుచి, పోషకాలకు పోషకాలను పొందవచ్చు.

**చర్మ సంరక్షణకు..**

బాదంపప్పులో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్గా పనిచేస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. విటమిన్ ఇ శరీర రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. క్యాన్సర్ కణాలను నాశనం చేసే శక్తి విటమిన్ ఇ కి ఉంటుంది. ఇది చర్మాన్ని సైతం సంరక్షిస్తుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలను తొలగిస్తుంది. దీంతో చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు.

**మెదడు ఆరోగ్యానికి..**

బాదంపప్పులో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్గా ఉంటారు. ఉత్సాహంగా మారుతారు. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే వారు బాదం టీని తాగుతుంటే ఫలితం ఉంటుంది. ఈ టీని చక్కెర లేకుండా సేవిస్తే షుగర్ లెవల్స్ను కంట్రోల్లో ఉంచుకోవచ్చు. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. బాదంపప్పులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ పప్పులో పాలీ అన్శాచురేటెడ్, మోనో అన్శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి రక్త నాళాల్లో ఉండే కొవ్వును కరిగిస్తాయి. దీంతో గుండె పోటు రాకుండా నివారించవచ్చు.

**ఎముకల దృఢత్వానికి..**

ఈ టీని తాగితే ఫైబర్ కూడా అధికంగా లభిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకునేలా చేస్తుంది. కొందరు భోజనం చేసిన తరువాత టీ తాగుతుంటారు. అది తాగితే అసిడిటీ వస్తుంది. కానీ బాదం టీని సేవిస్తుంటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. గ్యాస్ సమస్య తగ్గుతుంది. అజీర్తి నుంచి బయట పడవచ్చు. ఈ టీలో క్యాల్షియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా మారుస్తుంది. బాదం టీలో అనేక బి విటమిన్లు ఉంటాయి. ఇవి మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్గా ఉండేలా చేస్తాయి. బాదంపప్పులో ఉండే విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి. కనుక మీరు రోజూ తాగే టీ, కాఫీలకు బదులుగా బాదం టీని తాగితే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.

# మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం



గద్వాల, నేటిధాత్రి:

తెలంగాణలోని మున్సిపాలిటీ ఫలితాల్లో సంచలనం నమోదయ్యింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే చాలా మున్సిపాలిటీల ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఖాతాలో ఒక మున్సిపాలిటీ చేరింది. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మున్సిపాలిటీని కవిత పార్టీ అయిన తెలంగాణ జాగృతి పార్టీ కైవసం చేసుకుంది. తెలంగాణ జాగృతి పార్టీ అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింబల్ పై పోటీ చేసిన విషయం తెలిసిందే. జాగృతి పార్టీ నేత వాడేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో ఫార్వర్డ్ బ్లాక్ సింబల్‌తో పోటీ చేసి విజయం సాధించారు. మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులు ఉండగా.. కవిత జాగృతి పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు చెరో వార్డులో విజయం సాధించారు. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఘన విజయం సాధించింది. ఏఐఎఫ్‌బీ తరఫున పోటీ చేసిన కీలక అభ్యర్థి శ్రీను గత నెల రోజుల కింద మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధినేత్రి కవిత వెంట ఉన్నారు. ఆమెతో కలిసి పని చేశారు. అయితే.. వడ్డేపల్లి మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులకు గానూ.. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 8 గెలుచుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఒక్కో సీటు లభించింది. బీజేపీ, జనసేనకు మాత్రం ఒక్క సీటు కూడా రాలేదు. ముందుగానే కవిత తమ పార్టీకి చెందిన అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరుపున పోటీ చేస్తారని కవిత ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీలో విభేధాల అనంతరం పార్టీ కవితను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆమె ఒంటిరిగా మిగిలిపోయింది. ఈ విభేధాల అనంతరం జరిగిన తొలి ఎన్నికల్లో ఏకంగా ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ఆసక్తిగా మారింది.



# చిట్యాలలో ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ విజయం

నల్లగొండ, నేటిధాత్రి:

రాష్ట్రంలో రెండు కార్పొరేషన్‌లు, 116 మున్సిపాలిటీలకు ఇటీవల పోలింగ్ జరిగింది. ఇవాళ కౌంటింగ్ నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. నల్గొండ జిల్లాలోని చిట్యాల మున్సిపాలిటీలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన ఓ ట్రాన్స్‌జెండర్ విజయం సాధించారు. ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ చిట్యాల మున్సిపాలిటీలోని 1వ వార్డు నుంచి బరిలో దిగారు. ఎన్నికల ప్రచారంలో శ్వేత సుధాకర్ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా సుధాకర్ ఇచ్చిన హామీలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. దాంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను కాదని ఓటర్లు శ్వేత సుధాకర్‌ను గెలిపించుకున్నారు.

# హంగ్ మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్

## అప్పుడే బేరసారాలు మొదలు

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ వ్యాప్తంగా 7 మున్సిపల్ కార్పొరేషన్‌లు,116 మున్సిపాలిటీ లకు బుధవారం ఎన్నికలు జరుగగా.. శుక్రవారంఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. మొత్తం 136

కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరుగుతోంది. మధ్యాహ్నం 3 గంటల వరకు వెల్లడి అయిన ఫలితాల ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ 90కి పైగా మున్సిపాలిటీల్లో, బీఆర్ఎస్ 24 మున్సిపాలిటీల్లో విజయాలు సాధించాయి. అయితే పలు చోట్ల అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మధ్య గట్టిపోటీ నడుస్తోంది. ఏ పార్టీ మ్యాజిక్ ఫిగర్ అందుకోక కొన్నిచోట్ల హంగ్ ఏర్పడింది. దాంతో ఆయా మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్‌కు తెరలేచింది. మ్యాజిక్ ఫిగర్ కోసం అప్పుడే బేరసారాలు మొదలయ్యాయి. చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో స్వతంత్రులు, ఎక్స్ అఫిషియో సభ్యులు కీలకం కానున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల వరకు మొత్తం 16 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. ప్రజలు హంగ్ తీర్పు ఇచ్చిన మున్సిపాలిటీల్లో పరకాల, అలంపూర్, నర్సాపూర్, జిన్నారం, కేసముద్రం, ఇస్నాపూర్, ఆసిఫాబాద్, జమ్మికుంట, జనగామ, కామారెడ్డి, అమరచింత, కోహీర్, దేవరకద్ర, ఆసిఫాబాద్, వేములవాడ, రాయికల్, జహీరాబాద్, మహబూబాబాద్, ఆలియాబాద్, బోధన్, గద్వాల, బెల్లంపల్లి, క్యాతనపల్లి మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇప్పటివరకు వెల్లడైన ఫలితాల ప్రకారం.. బీఆర్ఎస్ పార్టీ తన ఖాతాలో 24 మున్సిపాలిటీలు వేసుకుంది. సంగారెడ్డి జిల్లాలోని గడ్డపోతారం, ఇంద్రేశం, గుమ్మడిదల.. జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ, మహబూబాద్ జిల్లాలోని తొర్రూరు, రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ నేరేడు చర్ల, హుజూర్‌నగర్, హాలియా, కోదాడ, నందికొండ, చండూరు, భూత్పూర్, ధర్మపురి, భీంగల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, అశ్వారావుపేట, స్టేషన్ ఘన్‌పూర్, ఆందోలు-జోగిపేట, సదాశివపేట, హుజూరాబాద్, కొల్లాపూర్, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్‌ఘన్‌పూర్, మధిర మున్సిపాలిటీల్లో గెలిచింది.

కాగా అనూహ్య రీతిలో వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్ గెలుచుకుంది. ఇక ఇతర పార్టీలు ఏ మున్సిపాలిటీలోనూ అధికారానికి దరిదాపుల్లో లేవు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మున్సిపల్ పరిధిలోని 24 వార్డులకు గాను బీఆర్ఎస్ 12, కాంగ్రెస్ 8, బీజేపీ 4 స్థానాలను దక్కించుకుంది. బీఆర్ఎస్ కు చెందిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు విస్తృత ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు అవిరాళంగా కృషి చేశారు.

# జనగామలోనూ తప్పని హంగ్

జనగామ, నేటిధాత్రి:

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో 11 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. జహీరాబాద్, కేసముద్రం, కోహీర్, దేవరకద్ర, అలంపూర్, ఇస్నాపూర్, అమరచింత, జనగామ, ఆసిఫాబాద్, జమ్మికుంట, జిన్నారం, బోధన్, వేములవాడ, గద్వాల, ఆలియాబాద్ లో హంగ్ ఏర్పడింది. హంగ్ నేపథ్యంలో ఈ మున్సిపాలిటీల్లో స్వతంత్రులు కీలకం కానున్నారు. జనగామలో హంగ్ నేపథ్యంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మున్సిపాలిటీ కైవసం చేసుకునేందుకు ఇండిపెండెంట్లు కీలకంగా మారారు. దీంతో చైర్మన్ పీఠం కోసం నలుగురు స్వతంత్ర అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇక



మిగిలిన వార్డుల్లో గెలిచిన అభ్యర్థులను పార్టీలోకి చేర్చుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పోటాపోటీ పడుతున్నారు. ఈ క్రమంలోనే ఆలియాబాద్ మున్సిపాలిటీలో ఓ అభ్యర్థిని పలువురు వ్యక్తులు కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో కాంగ్రెస్ 876 వార్డుల్లో గెలుపొందగా.. బీఆర్ఎస్ 462 వార్డుల్లో, బీజేపీ 138 వార్డుల్లో విజయం సాధించింది. ఇక గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకుంది.

# కుష్టు వ్యాధిపై నిర్లక్ష్యం వద్దు..

## తొలి దశలోనే గుర్తిస్తే పూర్తి నివారణ

- హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య
- జిల్లాలో 2,582 మంది అనుమానితుల గుర్తింపు.. 12 మందికి చికిత్స
- ఘనంగా ముగిసిన 'స్పర్శ్' అవగాహన పక్షోత్సవాలు.



హన్మకొండ, నేటిధాత్రి:

కుష్టు వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారానే ఆ వ్యాధిని సమాజం నుండి తరిమికొట్టగలమని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జనవరి 30న ప్రారంభమైన "స్పర్శ్" లెప్రసీ అవగాహన పక్షోత్సవాల ముగింపు కార్యక్రమం శుక్రవారం ఎంజీఎం ఆసుపత్రిలోని టి హెచ్ ఎస్ వార్డులో జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

క్షేత్రస్థాయిలో ముమ్మర సర్వే

జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ.. గత డిసెంబర్ 18 నుండి 30 వరకు ఏఎన్ఎంలు, ఆశాలు మరియు సూపర్‌వైజర్ల ద్వారా ఇంటింటికీ తిరిగి ఎల్.సి.డి.సి సర్వే నిర్వహించామని డాక్టర్ అప్పయ్య తెలిపారు. ఈ సర్వేలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 2,582 మంది అనుమానితులను గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. వీరిలో ఇప్పటివరకు 12 మందికి వ్యాధి నిర్ధారణ జరిగిందని, వారికి వెంటనే చికిత్స ప్రారంభించినట్లు వెల్లడించారు.

వివక్ష వీడండి - అంగవైకల్యం నివారించండి

కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల సమాజంలో ఉన్న వివక్ష తగదని, వారిని ప్రేమతో ఆదరించాలని ఆయన కోరారు. "తొలి దశలోనే లక్షణాలను గుర్తించి 6 నెలల పాటు ఏం డి టి చికిత్స తీసుకుంటే అంగవైకల్యం రాకుండా కాపాడుకోవచ్చు అని స్పష్టం చేశారు. ఈ పక్షోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు, సామాన్య ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించామని తెలిపారు.

డి ఈ ఐ సి సెంటర్ సందర్శన

అనంతరం డాక్టర్ అప్పయ్య డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ను సందర్శించారు. ఆర్.బి.ఎస్.కె బృందాల ద్వారా రిఫర్ చేయబడిన విద్యార్థులకు అందుతున్న వైద్య సేవలను, ఫాలో-అప్ రికార్డులను ఆయన నిశితంగా పరిశీలించారు.



అనంతరం డీ-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించి బాధితులకు అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎస్. శ్రీనివాస్, మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, డిపిఎంవోలు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలు




- రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్
- మరింత పటిష్టం కానున్న భారత్ రక్షణ రంగం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

భారత రక్షణరంగ పటిష్టత దిశగా మరో కీలక ముందడుగు పడింది. రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఫన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సుమారు రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో జరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణలు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణలు ఉన్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ జరిగిన మరో రెండు ఎస్-400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి. ఆపరేషన్ సిందూర్' సమయంలో ఉపయోగించిన క్షిపణుల నిల్వలను పునరుద్ధరించడం, వాయి రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం తాజా కొనుగోళ్ల ముఖ్య ఉద్దేశంగా డిఫెన్స్ వర్గాలు తెలిపాయి. ఇదేవిధంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వద్ద భారత వాయు రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, 400 కిలోమీటర్ల పరిధిలో వైమానిక ముప్పును సమర్థవంతంగా ఎస్-400 వ్యవస్థ అడ్డుకుంటుందని పేర్కొన్నాయి. పాకిస్థాన్‌తో గత ఏడాది తలెత్తిన ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్-400 వ్యవస్థ శత్రువుల వెన్నులో చలిపుట్టించింది. 314 కిలోమీటర్ల దూరంలోని పాక్ యుద్ధ విమానాన్ని కుప్పకూల్చింది. ఆదంపూర్, భుజ్ సెక్టార్లలో ఈ వ్యవస్థను మోహరించడంతో పాక్ గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ యుద్ధ విమానాలను ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ సరిహద్దులకు తరలించాల్సి వచ్చింది. ప్రస్తుతం కొనుగోలు చేయనున్న 400 కి.మీ, 200 కి.మీ, 150 కి.మీ, 40 కిలోమీటర్ల శ్రేణి క్షిపణులు శత్రువుల విమానాలు, డ్రోన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టగలవు.

# మొట్ట మొదటి మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుంది

## ఘనపూర్ మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంట, కడియం శ్రీహరి వెంటే ఉన్నారు



- మున్సిపాలిటీలో 70శాతానికి పైగా స్థానాలు గెలుచుకున్నాం...
- ప్రతిపక్షాలకు ప్రజలు ఓటుతోనే బుద్ధి చెప్పారు.
- ఇక నుండి ప్రతిపక్షాల ఆరోపణలు పట్టించుకోను.
- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు వెళ్తాం.
- నియోజకవర్గ అభివృద్దే ఏకైక ఎజెండా..
- 100కోట్లతో ఘనపూర్ మున్సిపాలిటీ రూపు రేఖలు మార్చేస్తా.
- ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం...
- అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలి.
- అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు....
- ప్రతిపక్షాలకు స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ప్రజలు ఓటతోనే తగిన బుద్ధి చెప్పారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.

స్టేషన్ ఘనపూర్, నేటిధాత్రి:

మొట్ట మొదటి స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికలలో భారీ విజయాన్ని నమోదు చేసిన కాంగ్రెస్ పార్టీ సంబరాలు అంబరాన్ని అంటాయి. 18స్థానాలకు 13స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి విజయదుందుంబి మోగించింది. దింతో ఘనపూర్ మున్సిపాలిటీ జై కాంగ్రెస్ నినాదాలతో మారుమోగింది. గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల సంబరాలతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పండగ వాతావరణం నెలకొంది. విజయం సాధించిన కౌన్సిలర్లకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు.


అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.... స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో 18వార్డులకు 13వార్డులలో విజయం సాధించి సంపూర్ణ మెజారిటీతో చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో 70శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందని, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో 72శాతం స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని తెలిపారు. ఈ గెలుపుతో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంట, కడియం శ్రీహరి వెంటే ఉన్నారనే విషయం స్పష్టం అయిందని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా, వ్యక్తిగత ఆరోపణలు చేసిన చేసినా మున్సిపాలిటీ ప్రజలు ఓటుతోనే తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. ఈ గెలుపు మా బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు.

ఇక నుండి ప్రతిపక్షాల ఆరోపణలు పట్టించుకోనని స్పష్టం చేశారు. నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళలా ముందుకు వెళ్ళానున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. అందుకు నియోజకవర్గ ప్రజల భాగస్వామ్యం కావాలని కోరారు. అవినీతి, అక్రమాలు లేని పాలన అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీ చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు మంజూరు చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి మరో 50కోట్ల నిధులు మంజూరు చేపించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. రానున్న రెండేళ్లలో 100కోట్లతో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ రూపు రేఖలు మార్చేస్తానని స్పష్టం చేశారు. అలాగే ప్రతీ వార్డులో అభివృద్ధి పనులకు 2కోట్ల రూపాయలు మంజూరు చేస్తానని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో అడిగిన వేంటేనే నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఘనపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం విశేష కృషి చేసిన నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అఖండ విజయాన్ని అందించిన మున్సిపాలిటీ ప్రజలకు, హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కాశ్మీర్‌తో కలిపి భారత్ మ్యాప్

## పాక్ గగ్గోలుతో తొలగించిన అమెరికా



ఇస్లామాబాద్, నేటిధాత్రి:

భారత్‌తో ట్రేడ్‌డీల్‌కు అంగీకారం కుదిరిన వేళ.. అమెరికా వాణిజ్య ప్రతినిధి భారత్ మ్యాప్ ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పాకిస్థాన్ గగ్గోలు పెట్టింది. చివరకు అగ్రరాజ్య అధికారులకు నచ్చజెప్పి ఆ మ్యాప్‌ను తొలగింపజేశారు. కశ్మీర్‌లోని కొంత భాగాన్ని పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించింది. కశ్మీర్‌ను జీవనాడిగా చెప్తూ.. ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. ఇలాంటి సమయంలో దాయాది పేర్కొంటున్నట్టుగా కాకుండా.. భారత్ మ్యాప్ ఉన్నది ఉన్నట్టుగా అమెరికా షేర్ చేసింది. దీన్నిచూసి తట్టుకోలేకపోయిన పాకిస్థాన్.. అమెరికా అధికారులను ఒప్పించి, దాన్ని తొలగించాలని ప్రాధేయపడటంతో వారు దానిని తొలగించారు. మ్యాప్ షేర్ చేయగానే తాము వెంటనే అగ్రరాజ్య అధికారులను సంప్రదించామని పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి తాహిర్ అంద్రాబి వెల్లడించడమే ఇందుకు నిదర్శనం. కాగా.. కశ్మీర్ విషయంలో భారత్ తన వైఖరిని బలంగా వినిపిస్తోంది. ఎప్పటికీ కశ్మీర్ భారత భూభాగమేనని తేల్చిచెప్పింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు.

# 19 నుంచి శుభముహూర్త కాలం

## ఎప్రిల్ 29 వరకు ఉంటాయంటున్న పండితులు



కాకినాడ, నేటిధాత్రి:

ధనుర్మాసం.. మౌఢ్యమితో శుభ ముహూర్తాలు లేక ఇంతకాలు వివాహాలు, ఇతర శుభకార్యాల జరగలేదు. ముహూర్తాలు లేక వివాహాలు నిలిచి పోయిన వారికి ఇది శుభవార్తే. ఈ నెల 19వ తేదీ నుంచి వరుస ముహూర్తాలతో పెళ్లి సందడి ప్రారంభం కానుంది. నాలుగు నెలల పాటు వరుస ముహూర్తాలతో వివాహ వేదికలు కళకళ లాడనున్నాయి. మౌఢ్యమి రోజుల్లో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు చేసుకుంటే శుభ ప్రథంగా ఉండదని పండితులు చెప్పారు. దీంతో ఆయా దినాల్లో ఆయా కార్యాలు జరగలేదు. ఈక్రమంలో మే వరకు అన్ని రకాల శుభకార్యాలకు అనుకూల మైన రోజులు ఉన్నట్లు పండితులు చెపుతున్నారు. ఫిబ్రవరి 19 నుంచి ఏప్రిల్ 29 వరుకు ముహూర్తాలు ఉన్నట్లు పండితులు ప్రకటించారు. మౌఢ్యమి కారణంగానే డిసెంబరు నుంచి శుభ ముహుర్తాలు లేవు. ఈ కారణంగా వివాహాలు, ఇతర శుభకార్యాలు నిలిచిపోయాయి. ఈ సంవత్సరం ఎక్కువ ముహూర్తాలు ఉన్నందున వివాహాలు కూడా ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. దీంతో అటు వస్త్ర, బంగారం వ్యాపారాలు కళకళ లాడనున్నాయి.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999